తత్త్వత్రయమావతు - చిత్తు మచిత్తు మీశ్వరను మెన్ఱుద్దేశిత్తక్రమత్తిలే, ప్రథమమ్ చిచ్ఛబ్ద వాచ్యనాన వాత్మావినుడైయ స్వరూపస్వభావవిశేషఙ్గళై స్ఫుటమాక వరుళిచ్చెయ్‌తార్ కీழ்; అనన్తరమ్ అచిద్వస్తువినుడైయ స్వరూపస్వభావవిశేషఙ్గళై అతిస్ఫుటమాక వరుళిచ్చెయ్‌కిఱార్.

౧. అతిల్ ప్రథమత్తిలే అచిల్లక్షణత్తై యరుళిచ్చెయ్‌కిఱార్. (అచిత్తు, జ్ఞానశూన్యమాయ్, వికారాస్పదమాయిరుక్కుమ్) ఎన్ఱు.

అచిత్తాకిఱతు - చైతన్యానాధారమానవస్తువిఱే. అతు తన్నై యరుళిచ్చెయ్‌కిఱార్. (జ్ఞానశూన్యమాయ్) ఎన్ఱు. అత్తైప్పఱ్ఱివిఱే, శ్రుతి, భోగ్యశబ్దత్తాలే, అచిత్తైచ్చొల్లిఱ్ఱు. వికారాస్పదమాకైయావతు - వికారత్తుక్కిరుప్పిడమా యిరుక్కై. వికారమావతు - అవస్థాన్తరాపత్తి. అతావతు - చిత్స్వరూపమ్పోలే, సదైకరూపమాయిరాతొழிకై.

౧. అచిత్తు, జ్ఞానశూన్యమై, వికారాస్పదమై యుండును.

తత్త్వత్రయమనగా - చిత్తు నచిత్తు నీశ్వరుడు నని యుద్దేశించినవరుసలో మొదట చిచ్ఛబ్ద వాచ్యుడైన యాత్మయొక్క స్వరూప స్వభావ విశేషములను స్ఫుటముగ నింతకుమున్ను సెలవిచ్చిరి. ఇకపైని అచిద్వస్తువుయొక్క స్వరూప స్వభావ విశేషములను అతిస్ఫుటముగాను సెలవిచ్చుచున్నారు.

౧. అందు మొదట నచిల్లక్షణమును సెలవిచ్చుచున్నారు. (అచిత్తు జ్ఞానశూన్యమై వికారాస్పదమై యుండును) అని.

అచిత్తు అనగా - చైతన్యమునకు ఆధారము కానివస్తువు. దానిని సెలవిచ్చుచున్నారు (జ్ఞానశూన్యమై) అని. దానినిబట్టియేగదా శ్రుతి, భోగ్యశబ్దముచే అచిత్తును చెప్పినది. (వికారాస్పదమగుట) యనఁగా - వికారమునకు నివాసస్థానమైయుండుట. వికారమనఁగా - మఱియొకయవస్థను పొందుట. అనగా చిత్స్వరూపమువలె నెల్లప్పుడు నొక్కరూపమై యుండకుండుట.

౨. ఇతు శుద్ధసత్త్వమెన్ఱుమ్ మిశ్రసత్త్వమెన్ఱుమ్ సత్త్వశూన్యమెన్ఱుమ్ త్రివిధమ్.

3. ఇతిల్ శుద్ధసత్త్వమావతు - రజస్తమస్సుక్కళ్ కలశాతే కేవల సత్త్వమాయ్, నిత్యమాయ్,

౨. ఇప్పడి యితినుడైయ లక్షణత్తై యరుళిచ్చెయ్తవనన్తరమ్, ఇవ్వచిత్తత్త్వన్దాన్ సత్త్వైకాధారమాయుమ్, సత్త్వాదిగుణత్రయాధారమాయుమ్, సత్త్వాదిగుణత్రయశూన్యమాయుమ్ మూన్ఱువకైప్పట్టిరుక్కుమ్బడియై యరుళిచ్చెయ్కిఱార్. (ఇతు శుద్ధసత్త్వమెన్ఱుమ్, మిశ్రసత్త్వమెన్ఱుమ్, సత్త్వశూన్యమెన్ఱుమ్ త్రివిధమ్) ఎన్ఱు.

3. ఉద్దేశక్రమత్తిలే అచిత్త్రియత్తినుడైయవుమ్ స్వరూపస్వభావవిశేషఙ్గళై ప్రతిపాదిప్పతాకనినైత్తు, ప్రథమమ్ శుద్ధసత్త్వత్తిన్బడియై యరుళిచ్చెయ్కిఱార్. (ఇతిల్ శుద్ధసత్త్వమావతు) ఎన్ఱు తుడఙ్గి.

శుద్ధసత్త్వమెన్ఱతు - గుణాన్తరమ్కలశాత సత్త్వగుణత్తైయుడైయ తెన్ఱపడి. అత్తైయరుళిచ్చెయ్కిఱార్. (రజస్తమస్సుకళ్ కలశాతే కేవలసత్త్వమాయ్) ఎన్ఱు. [౧]"క్షయన్తమస్య రజసః పరాకే" [౨]"తమసస్తుపారే" [౩]"తమసఃపరస్తాత్" "పఞ్చశక్తిమయే దివ్యే శుద్ధసత్త్వే సుఖాకరే" ఎన్ఱు శ్రుతిస్మృతికళిలే యిప్పడి శొల్లానిన్ఱతిఱే. (నిత్యమాయ్) అతావతు - అనాదినిధనమాయిరుక్కై. [౪]"తదక్షరేపరమేవ్యోమన్" [౫]"కాలాతీతమనాద్యన్తమప్రాకృత

౨. ఇది శుద్ధసత్త్వమనియు మిశ్రసత్త్వమనియు సత్త్వశూన్యమనియు త్రివిధము.

3. ఇందు శుద్ధసత్త్వమైనది - రజస్తమస్సులు కలియని కేవలసత్త్వమై, నిత్యమై,

౨. ఇట్లు దీనిలక్షణమును సెలవిచ్చినపిదప నీయచిత్తత్త్వమే ఒక్క సత్త్వగుణమునకు ఆధారముగాను, సత్త్వ రజస్తమోగుణములు మూటికిని ఆధారముగాను, సత్త్వాదిగుణములు లేకుండను మూడువిధములైయుండుటను సెలవిచ్చుచున్నారు. (ఇది శుద్ధసత్త్వమనియును మిశ్రసత్త్వమనియును సత్త్వశూన్యమనియును త్రివిధము) అని.

3. ఉద్దేశించినక్రమమందే అచిత్తులు మూటియొక్కయును స్వరూప స్వభావవిశేషములను ప్రతిపాదించునదిగాతలంచి మొదట శుద్ధసత్త్వముయొక్క విధమును సెలవిచ్చుచున్నారు. (ఇందు శుద్ధసత్త్వమైనది) అని మొదలుపెట్టి.

శుద్ధసత్త్వమనినది మరియొకగుణముకలియని సత్త్వగుణమును కలదియనుట. దానిని సెలవిచ్చుచున్నారు (రజస్తమస్సులుకలియని కేవలసత్త్వమై) అని. [౧]"రజస్సునకు పైగానున్న పరమపదమందు నివసించుచున్నవాఁడు." [౨]"ప్రకృతికన్న పైభాగమందు" [౩]"ప్రకృతికన్న పైన" "(పరమేష్ఠి - పురుష - విశ్వ - నివృత్తి - సర్వులనెడి) ఐదుశక్తులు స్వరూపముగాగలదియును సుఖమునకు స్థానమైనదియును దివ్యమునగు శుద్ధసత్త్వమందు" అని శ్రుతిస్మృతులలో నిట్లు చెప్పఁబడినదిగదా. (నిత్యమై) అనగా-ఆద్యంతములులేనిదై యుండుట. [౪]"అదినాశములేని పరమాకాశమందు" [౫]"కాలమునతిక్రమించినదియును ఆద్యంతములు లేనిదియును

జ్ఞానానన్దజనకమాయ్, కర్మత్తాలన్ఱిక్కే కేవలభగవదిచ్ఛైయాలే విమాన గోపుర మణ్డప ప్రాసాదాదిరూపేణ పరిణమిక్కక్కడవతాయ్,

మచఞ్చలమ్ | ప్రాప్యమర్చిః పథా సద్భిర్మయి సన్యస్తమానసైః" [౧]"యత్తత్పురాణమాకాశం సర్వస్మాత్పరమం ధ్రువమ్ | యత్పదం ప్రాప్య తత్త్వజ్ఞా ముచ్యన్తే సర్వకిల్బిషైః" ఎన్ఱితినుడైయ నిత్యత్వముమ్ శ్రుతిస్మృతికళిలే శొల్లప్పట్టతు. (జ్ఞానానన్దజనకమాయ్) శుద్ధసత్త్వమాకైయాలే జ్ఞానానన్దజనకమాయిరుక్కుమిఱే. సత్త్వమ్ జ్ఞానసుఖావహమాయిఱే యిరుప్పతు. ఆకైయిఱే 'శుద్ధసత్త్వే' ఎన్ఱ వనన్తరత్తిలే 'సుఖాకరే' ఎన్ఱతు. (కర్మత్తాలన్ఱిక్కే కేవలభగవదిచ్ఛైయాలే విమాన గోపుర మణ్డప ప్రాసాదాదిరూపేణ పరిణమిక్కక్కడవతాయ్). అతావతు- చేతనర్ కర్మానుగుణమాక విచ్ఛిక్క, అన్ద విచ్ఛానుగుణమాక భగవత్సఙ్కల్పత్తాలే చతుర్వింశతితత్త్వమాయ్క్కొణ్డు పరిణమిత్తు, చేతనర్క్కు భోగ్యభోగోపకరణభోగస్థానఙ్గళాకిఱ ప్రకృతితత్త్వమ్పోలన్ఱిక్కే స్వభోగార్థమాకవుణ్డాన భగవదిచ్ఛైయాలే విమానగోపురాదిరూపేణ పరిణమియానిఱ్కుమెన్ఱగై. [౨]"దేవానాం పూరయోధ్యా తస్యాం హిరణ్మయః కోశః|యో వై తాం బ్రహ్మణో వేద అమృతేనావృతాం పురీమ్" [౩]"అపరాజితా పూర్బ్రహ్మణః" [౪]"ప్రజాపతేస్సభాం వేశ్మ ప్రపద్యే" ఎన్ఱు శ్రుతియిలేయుమ్ సఙ్గ్రహేణ నిత్యవిభూతియిలుణ్డాన దివ్యనగరదివ్యాయతనాదికళ్ శొల్లప్పట్టతు. ఇతు తన్నై భాష్య

జ్ఞానానందజనకమై, కర్మముచేత కాక కేవల భగవదిచ్ఛచేత విమాన గోపుర మంటప ప్రాసాదాదిరూపముగా పరిణమించవలసినదై,

నిశ్చలమైనదియును అగు అప్రాకృతస్థానము నాయందు లెస్సగనుంచఁబడిన మనస్సులుకల సత్పురుషులచే అర్చిర్మార్గమువలన పొందఁదగినది." [౧]"ఏపరమాకాశము ప్రాచీనమును సర్వాధికమును స్థిరమునో ఏపదమునొంది తత్త్వవేత్తలు సమస్తదోషముల చేతను విడువఁబడుచున్నారో" అని దీనియొక్క నిత్యత్వము శ్రుతిస్మృతులలో చెప్పఁబడినది. (జ్ఞానానందజనకమై) శుద్ధసత్త్వమగుటచే జ్ఞానానందజనకమైయుండును. సత్త్వము జ్ఞానసుఖములనిచ్చునదిగా గదా ఉండును. కావుననే 'శుద్ధసత్త్వమందు' అనినపిదప 'సుఖమునకు స్థానమైనది' యనినది. (కర్మముచేతకాక కేవల భగవదిచ్ఛచేత విమాన గోపుర మండప ప్రాసాదరూపముగ పరిణమింపవలసినదై) అనగా - చేతనుడు కర్మానుగుణముగ కోరగ, ఆకోరిక కనుగుణమైన భగవత్సంకల్పముచే ఇరువదినాలుగు తత్త్వములగుచుండి పరిణమించి చేతనులకు అనుభవించ తగినది, అనుభవించుటకు సాధన సామగ్రియైనది, అనుభవించుటకు స్థానమైనదియునైన ప్రకృతి తత్త్వమువలెగాక ; తనకు అనుభవించుటకొరకు గల్గినయిచ్ఛచే విమానగోపురాది రూపముగ పరిణమించునిల్చును అనుట [౨]"దేవతలపురం బయోధ్య అందొక బంగారుఇల్లున్నది, విరిజానదిచేత చుట్టబడియున్న దానినెవడెరుగునో" [౩]"పరమాత్మయొక్క నగరము, అపరాజితయను పేరుగలది" [౪]"పరమాత్మయొక్క సభాస్థానీయంబగు నింటిం బ్రవేశింపుచున్నాను" అని శ్రుతియందును సంగ్రహముగ నిత్యవిభూతియందుగల దివ్యనగర దివ్యాయతనాదులు చెప్పఁబడినవి. దీనిని

నిరవధిక తేజోరూపమాయ్, నిత్యముక్తరాలు మీశ్వరనా
లుమ్ పరిచ్ఛేదిక్కవరితాయ్,

కారర్ శ్రీవైకుణ్ఠగద్యత్తిలే [౧]'దివ్యావరణశతసహస్రావృతే, దివ్యకల్పకతరూపశోభితే, దివ్యోద్యానశతసహస్రకోటిభిరావృతేఽతిప్రమాణే దివ్యాయతనే కస్మింశ్చిద్విచిత్రదివ్యరత్నమయ దివ్యాస్థానమణ్డపే' ఎన్ఱు తుడఙ్గి విస్తరేణ అరుళిచ్చెయ్తారిఱే. (నిరవధిక తేజోరూపమాయ్) అతావతు - అగ్న్యాదిత్యాది తేజఃపదార్థఙ్గళైయుమ్ ఖద్యోతకల్పమాక్కుమ్పడి యళవిఱన్ద తేజస్సే వడివాయిరుక్కై. [౨]''నతత్రసూర్యోభాతి నచన్ద్రతారకం నేమావిద్యుతోభాన్తి కుతోయమగ్నిః'' [౩]''అత్యర్కానలదీప్తం తత్ స్థానం విష్ణోర్మహాత్మనః। స్వయైవప్రభయా రాజన్ దుష్ప్రేక్ష్యం దేవదానవైః'' ఎన్నక్కడవతిఱే. [౪] ''శుడరొళియాయ్నిన్ఱ తన్నుడైచ్చోతి'' [౫] ''శుడర్విట్టోఙ్గుఞ్జుడర్చ్చోతివెళ్ళమ్'' [౬] ''విళఙ్గుఞ్జుడర్చ్చోతి'' ఎన్ఱాళ్వారుమితినుడైయ నిరవధిక తేజోరూపత్వత్తై ప్పలవిడఙ్గళిలు మరుళిచ్చెయ్తారిఱే. (నిత్యముక్తరాలు మీశ్వరనాలుమ్ పరిచ్ఛేదిక్కవరితాయ్) అతావతు- ఇతినుడైయ పరిమాణాదికళ్ ఒరువరాలుమళవిడవొణ్ణాతపడి యిరుక్కుమాయిన్ఱు. [౭]'తేషామపి ఇయత్ పరిమాణమ్ఇయదైశ్వర్యమ్ ఈదృశస్వభావ మితిపరిచ్ఛేత్తు మయోగ్యే' ఎన్ఱు నిత్యరాల్ పరిచ్ఛేదిక్కవొణ్ణాతెన్ఱు శ్రీవైకుణ్ఠగద్యత్తిలే భాష్యకారరరుళిచ్చెయ్తవితు ముక్తరుక్కు మొక్కుమిఱే. ఈశ్వరజ్ఞానత్తోపాతి

నిరవధిక తేజోరూపమై, నిత్యముక్తులచేతను నీశ్వరునిచేతను
పరిచ్ఛేదింప తగనిదియై,

భాష్యకారులు శ్రీవైకుంఠగద్యమందు [౧]'దివ్యమైనవియు ననేకములునగుగోడలచే నావరింపఁబడినదియు దివ్యములైనకల్పవృక్షములచే శోభించుచున్నదియును దివ్యములైనఉద్యానములతో కూడియున్నదియు మిక్కిలి గొప్పదియు నగు దివ్యగృహమందున్న విచిత్రములైదివ్యములైన రత్నములతో కూడియున్న యాస్థాన మండపమందు.' అని మొదలుపెట్టి విస్తరముగ నానతిచ్చిరిగదా. (నిరవధిక తేజోరూపమై) అనగా-అగ్ని, సూర్యుడు మొదలగు తేజఃపదార్థములను మిణుగురుపురుగుతో సమముగనుండునవిగ జేయునట్లుండునదియు కొలతలేనిదియునగు తేజస్సే స్వభావమైయుండుట. [౨]''అచ్చటసూర్యుడుప్రకాశింపుచుండలేదు. చంద్రుడును నక్షత్రములునట్లే, ఈ మెరుపులు ప్రకాశింపవు. ఈఅగ్ని ఎట్లుప్రకాశించును''—[౩]''ఓ రాజా! మహానుభావుడగు విష్ణువుయొక్క నెలవు సూర్యుడు అగ్ని మొదలగువారికన్న ప్రకాశమానమై స్వీయకాంతిచేతనే దేవదానవులచే చూడశక్యముగాకయున్నది'' అనదగియున్నదిగదా. [౪]''నిరవధిక తేజోరూపమై ఏకరూపమైయున్న స్వాసాధారణదేశము'' [౫]''సుడిబడివర్తించుచున్న తేజస్సముద్రమందు'' [౬]''గొప్ప తేజస్సేరూపముగాగల'' అనియాళ్వారును దీనియొక్క అవధిలేని తేజస్స్వరూపముగాగలిగియుండుటను అనేకస్థలములయందు సెలవిచ్చిరిగదా. (నిత్యముక్తులచేతను నీశ్వరునిచేతను పరిచ్ఛేదింపతగనిదియై) అనగా-దీనియొక్క పరిమాణము మొదలైనవి, యొకరిచేతను కొలతంబెట్టవీలుగానట్లుండునదియాయెను. [౭]''వారలకునింతపరిమాణముగలది, ఇంతఐశ్వర్యముకలది, ఇట్టిస్వభావముకలది, అని నిశ్చయించుటకుతగని' అని నిత్యులచేకొలువఁదగదని శ్రీవైకుంఠగద్యమున భాష్యకారులు సెలవిచ్చినయిది ముక్తులకును సరిపడును. ఈశ్వరజ్ఞానముతోపాటువీరలజ్ఞానమునకునుసర్వదర్శిత్వ

అత్యద్భుతమాయిరుప్పతొన్ఱు.
౮. ఇత్తైశిలర్ జడమెన్ఱార్కళ్, శిలర్ అజడమెన్ఱార్కళ్.

యివర్కళుడైయ జ్ఞానత్తుక్కుమ్ సర్వదర్శిత్వముణ్డాకైయాలే అవనాల్ పరిచ్ఛేదిక్కలామాకి లివర్కళాలుమ్ పరిచ్ఛేదిక్కలామిఱే. ఆకైయాల్ అవనుక్కుమరిలెన్ఱైగై. ఆనాల్, ఇవర్కళుడైయ సర్వజ్ఞతైక్కు కొత్తైవారాతోవెన్నిల్? వారాతు. సర్వజ్ఞతైయావతు - సర్వత్తైయుముళ్ళపడి యఱికైయిఱే. పరిచ్ఛేద్యమాకిల్ పరిచ్ఛేదత్తఱికైయుమ్, అపరిచ్ఛేద్యమాకిలప్పడి యఱికైయుమిఱే యుళ్ళతు. సీమైయిల్లాతతొన్ఱుక్కు సీమైయఱియామై సర్వజ్ఞతైక్కనుగుణమెన్నుమిడమ్, [1]“దేవిత్వన్మహిమావధిర్నహరిణా నాపిత్వయాజ్ఞాయతే యద్యప్యేవ మథాపినైవ యువయో స్సర్వజ్ఞతా హీయతే। యన్నాస్త్యేవ తదజ్ఞతా మనుగుణాం సర్వజ్ఞతాయావిదుర్వ్యోమాం భోజమిదన్తయాకిలవిద న్నాభ్రాన్తోయమిత్యుచ్యతే” ఎన్ఱు శ్రీస్తుతియిలే ఆళ్వానరుళిచ్చెయ్‌తార్. ఇజ్జనన్ఱాకిల్ [2]“తనక్కున్దన్ఱన్మైయఱివరియాన్” ఎన్గిఱవితువుమ్ సర్వజ్ఞతైయోడువిరోధిక్కుమ్. ఆకైయాల్ నిత్యముక్తేశ్వరర్కళా లపరిచ్ఛేద్యమెన్ఱవితిఱ్ఱుకుఱైయిల్లై. ఇత్తాల్ ఇతినుడైయ వైభవఞ్జొన్నపడి. (అత్యద్భుతమాయిఉప్పతొన్ఱు) అత్యద్భుతత్వమావతు-అనుక్షణమపూర్వాశ్చర్యావహత్వమ్. [3]‘అనన్తాశ్చర్యానన్తమహావిభవ’ ఎన్ఱారిఱే భాష్యకారర్. ఆక శుద్ధసత్వమావతిప్పడియిరుప్పతొన్ఱెన్ఱతాయిత్తు.

౮. (ఇత్తైచ్చిలర్ జడమెన్ఱార్కళ్ శిలర్ అజడమెన్ఱార్కళ్) అతావతు- ఇన్దశుద్ధసత్వన్నై ౨ ఇన్దదర్శనస్థర్ తఙ్గళిలేశిలర్ జడమెన్ఱుశొన్నార్కళ్; అజ్జనన్ఱిక్కే, శిలరజడమెన్ఱుశొన్నా

అత్యద్భుతమైయుండునది యొకటి.
౮. దీనిని కొందరు జడమనినారు, కొందరు అజడమనినారు.

ముండుటను ఆతనిచే పరిచ్ఛేదింప శక్యమగునెడల వీరిచేతనును పరిచ్ఛేదింప శక్యమగునుగదా. కావునవానికిని అశక్యమనుట. అయితే వీరిసర్వజ్ఞతకులోపము రాదా యనిన రాదు. సర్వజ్ఞతయనగా-నంతటిని ఉన్నచొప్పున నెరుగుట. కొలువతగినదైనయెడను కొలిచియెరుగుట. కొలువతగనిదైన యెడనుఅట్లుఎరుగుటయు నె కలది. ఎల్లలేనియొక్కదానియొక్క ఎల్ల నెరుగమి సర్వజ్ఞతకు అనుగుణమనునంశము, [1]“ఓ దేవీ! నీమహిమావధిహరిచేతనునీచేతను తెలియఁబడదు. ఐననుమీయిరువురి సర్వజ్ఞతకును లోపములేదు. ఏదిలేనిదోదానినెఱుగమి సర్వజ్ఞతకు అనుగుణమైనదానినిగాఁజెప్పుదురు. గగనారవిందమిట్టిదియని తెలిసికొనినవాడు వీడుభ్రాంతుడనిచెప్పఁబడుచున్నాడుగదా” అనిశ్రీస్తుతియందు కూరత్తాళ్వాను సెలవిచ్చిరి. ఇట్లుకానియెడల [2]“తనకునుతనస్వభావము తెలియనివాడు” అనునదియును సర్వజ్ఞతతో విరోధించును. కావుననిత్యముక్తేశ్వరుల చేత కొలువతగనిదియనుదీనియందుకొదువలేదు. దీనిచేతనిత్యవిభూతివైభవము చెప్పఁబడినదయ్యెను. (అత్యద్భుతమైయుండునది యొకటి) అత్యద్భుతత్వమనగా- ప్రతిక్షణమందు నపూర్వమైన యాశ్చర్యమును కలుగఁజేయునట్లుండుట. [3]‘అవధిలేనియాశ్చర్యముగలదియు, అవధిలేనివిభవముగలదియు’ అనినారుగదా భాష్యకారులు. కాగా శుద్ధసత్వమనునది యిట్లుండునని యొకటి యనుటయయ్యెను.

౮. (దీనిని కొందరు జడమనినారు కొందరజడమనినారు) అనగా- ఈశుద్ధసత్వమునే ఈ దర్శనము [సిద్ధాన్తము] వారిలో కొందరు జడమనిచెప్పినారు. అట్లుగాక కొందరు అజడమనిచెప్పి

౫. అజడమానపోతు, నిత్యర్కుమ్ ముక్తర్కుమ్ ఈశ్వరనుక్కుమ్ జ్ఞానత్తైయొఴియవుమ్ తోన్ఱుమ్.*

౬. సంసారికళుక్కుత్తోన్ఱాతు.

ర్కళెన్ఱై. ౧“ఇహాజడామాదిమాం కేచిదాహుః” ఎన్ఱిఱే అభియుక్తరుఞ్జొల్లిన్ఱు.

౫. జడమాకైయావతు-స్వయం ప్రకాశమన్ఱిక్కే యిరుక్కై. అజడమాకైయావతు-స్వయంప్రకాశమాయిరుక్కై. అత్తైయరుళిచ్చెయ్కిఱార్. (అజడమానపోతు నిత్యర్కుమ్ ముక్తర్కుమ్ ఈశ్వరనుక్కుమ్ జ్ఞానత్తైయొఴివుమ్ తోన్ఱుమ్) ఎన్ఱు.

అజడమానపోతెన్ఱతు-జడమెన్ఱుమ్ ఒరుపక్షఞ్జొల్లుకైయాలే, అప్పడియన్ఱిక్కే యిప్పడియాన పోతెన్ఱపడి. అన్దపక్షత్తైవిట్టిత్తై యుపపాదిక్కైయాలేయివర్ తమక్కితువే తిరువుళ్ళమెన్ఱుతోన్ఱా నిన్ఱతిఱే. జ్ఞానత్తైయొఴియవుమ్తోన్ఱుమెన్ఱతు, జ్ఞానత్తాలే తన్నై యఱియవేణ్డాతపడి తానే ప్రకాశిక్కుమెన్ఱపడి.

౬. ఇప్పడి స్వయంప్రకాశమాయిరుక్కుమాకిల్ సంసారికళుక్కు జ్ఞానవేద్యమాకవేణ్డాతే తానేతోన్ఱవేణ్డావో వెన్గిఱశఙ్కైయిలే యరుళిచ్చెయ్కిఱార్. (సంసారికళుక్కుత్తోన్ఱాతు) ఎన్ఱు.

ఇతుతాన్ అభియుక్తరాలే విస్తరేణ ప్రతిపాదిక్కప్పట్టతు. ఎఙ్ఙనేయెన్నిల్; “త్రివిధా చేతనఙ్గళ్’ ఎన్ఱెడుత్తు, ‘అవఱ్ఱిల్ ప్రకృతియుమ్ కాలముమ్ జడఙ్గళ్; శుద్ధసత్త్వమాన ద్ర

---

౫. అజడమైనప్పుడు, నిత్యులకును, ముక్తులకును, ఈశ్వరునకును, జ్ఞానములేకనే తోఁచును.

౬. సంసారులకుతోఁచదు.

నారు అనుట. ౧“ఇందులో మొదటిదానిని జడమనికొందరు చెప్పినారు” అనికదా ప్రామాణికులును చెప్పునది.

౫. జడమగుటయనగా- స్వయంప్రకాశము లేకయుండుట. అజడమౌటయనగా - స్వయంప్రకాశమైయుండుట. దానిని ఆనతిచ్చుచున్నారు. (అజడమైనపుడు నిత్యులకును ముక్తులకును ఈశ్వరునకును జ్ఞానములేకనును తోఁచును) అని.

అజడమైనప్పుడు అనినది జడము అనియును ఒకపక్షము చెప్పుటచే అట్లుగాక ఇట్లైనయప్పుడుఅనుట. ఆపక్షమును విడిచిదీనిని ఉపపాదించుటచే వీరికి ఇదియె సమ్మతము అని తోఁచుచున్నది. జ్ఞానములేకనునుతోఁచుననగా జ్ఞానముచే తనను యెరుగనక్కర లేకుండా తానే ప్రకాశించునని తాత్పర్యము.

౬. ఇట్లు స్వయంప్రకాశమై యుండునెడల సంసారులకు జ్ఞానముచే నెరుగతగినదికానక్కరలేకుండా తానుగానే తోఁచవలదా అనుశంకయందు సెలవిచ్చుచున్నారు. (సంసారలకు తోఁచదు) అని.

ఇదియభియుక్తులచే విస్తరముగా ప్రతిపాదింపఁబడినది. ఎట్లనగా- “త్రివిధా చేతనములు” అనియెత్తి ‘వానిలో ప్రకృతియును కాలమును జడములు, శుద్ధసత్త్వమైనద్రవ్యమును జడమనికొందరు

---

* ఒఴియత్తోన్ఱుమ్. ఎన్ఱు శిల శ్రీకోశఙ్గళిల్ కాణ్గిఱతు.

వ్యత్తైయుమ్ జడమెన్ఱు, శిలర్ శొల్లువర్కళ్. జడత్వమావతు - స్వయంప్రకాశ మన్ఱిక్కేయిరుక్కై. భగవచ్ఛాస్త్రాది పరామర్శమ్పణ్ణిన వర్కళ్, జ్ఞానాత్మకమాక శాస్త్రసిద్ధమాకైయాలే శుద్ధసత్త్వద్రవ్యత్తై స్వయంప్రకాశమెన్బర్కళ్. ఇప్పడి స్వయంప్రకాశమాకిల్ సంసారికళుక్కు శాస్త్రవేద్యమాక వేణ్డాతే తానేతోన్ఱ వేణ్డావో వెన్నిల్; సర్వాత్మాక్కళుడైయవుమ్ స్వరూపముమ్ ధర్మభూతజ్ఞానముమ్ స్వయంప్రకాశమాయిరుక్క, స్వరూపన్దన్నక్కే స్వయంప్రకాశమాయ్ వేఱెల్లార్క్కుమ్ జ్ఞానాన్తరవేద్యమానాప్పోలవుమ్, ధర్మభూతజ్ఞానముమ్ స్వాశ్రయత్తుక్కే స్వయంప్రకాశమాయ్, ఇతరర్క్కు స్వయంప్రకాశమల్లాతాప్పోలవుమ్. ఇతువుమ్ నియతవిషయమాక స్వయంప్రకాశమానాల్ విరోధమిల్లై. ౧"యోవేత్తియుగపత్సర్వం ప్రత్యక్షేణ సదాస్వతః। తంప్రణమ్యహరిం శాస్త్రం న్యాయతత్త్వం ప్రచక్ష్మహే" ఎన్ఱపడియే ధర్మభూతజ్ఞానత్తాలే సర్వత్తైయుమ్ సాక్షాత్కరిత్తుక్కొణ్డిరుక్కుమ్ ఈశ్వరనుక్కు శుద్ధసత్త్వద్రవ్యమ్ స్వయంప్రకాశమా యిరుక్కుమపడి ఎఙ్ఙనేయెన్నిల్; ఇవనుడైయ ధర్మభూతజ్ఞానమ్, దివ్యాత్మస్వరూపమ్ ముతలాక సర్వత్తైయుమ్ విషయీకరియానిఱ్క, దివ్యాత్మస్వరూపమ్ స్వయంప్రకాశమాయిరుక్కుమాప్పోలే, ఇతువుమ్ స్వయంప్రకాశమాయిరుక్కలామ్. ఇప్పడి నిత్యర్క్కుమ్ తుల్యమ్. విషయప్రకాశనకాలత్తిలే ధర్మభూతజ్ఞానమ్ స్వాశ్రయమాత్రత్తుక్కే స్వయంప్రకాశమానాప్పోలే, ముక్తర్క్కుమవ్వవస్థైయిలే ఇతు స్వయంప్రకాశమానాల్ విరోధమిల్లై. ధర్మభూతజ్ఞానత్తినుడైయ స్వాత్మప్రకాశనశక్తియానతు విషయప్రకాశనమిల్లాతకాలత్తిల్ కర్మవిశేషఙ్గళాలే ప్రతిబద్ధైయానాప్పోలే, శుద్ధసత్త్వత్తినుడైయ స్వాత్మప్రకాశనశక్తియుమ్ బద్ధదశైయిల్ ప్రతిబద్ధైయాకైయాలే శుద్ధ

చెప్పుదురు. జడత్వమనగా-స్వయంప్రకాశములేకయుండుట. భగవచ్ఛాస్త్రాదులను విమర్శించినవారు జ్ఞానాత్మకముగా శాస్త్రసిద్ధమగుటచే శుద్ధసత్త్వద్రవ్యమును స్వయంప్రకాశమందురు. ఇట్లు స్వయంప్రకాశమైనయెడను సంసారులకు శాస్త్రముచే నెఱుగతగినది కానక్కరలేకుండా తానే తోచవలదాయనిన సర్వాత్మలయొక్కయు స్వరూపమును ధర్మభూతజ్ఞానమును స్వయంప్రకాశములయినను స్వరూపము తనకేస్వయంప్రకాశమై వేరందరకును మఱియొకజ్ఞానముచే నెఱుగదగినదియైనట్లును ధర్మభూతజ్ఞానము తనయాశ్రయమునకే స్వయంప్రకాశమై ఇతరులకు స్వయంప్రకాశముకానట్లును; ఇదియు నియతవిషయముగా స్వయంప్రకాశమయితే విరోధములేదు. ౧"ఎల్లప్పుడునొక్కమారు స్వయముగనంతటి నెవ్వడెఱుగునో అట్టి శ్రీహరిని నమస్కరించి న్యాయతత్త్వమను శాస్త్రమును జెప్పగలము" అనుచొప్పున ధర్మభూతజ్ఞానముచే సర్వమును సాక్షాత్కరించుకొనియుండు నీశ్వరునకు శుద్ధసత్త్వద్రవ్యము స్వయంప్రకాశమై యుండుప్రకార మెట్లననగా; వీనియొక్క ధర్మభూతజ్ఞానము, దివ్యాత్మస్వరూపము మొదలుగనంతటిని విషయీకరించునదియైయుండ, దివ్యాత్మస్వరూపము స్వయంప్రకాశమైయుండునటుల, నిదియును స్వయంప్రకాశమైయుండవచ్చును. ఇట్లు నిత్యులకును సమానము. విషయమును ప్రకాశింపఁజేసెడి కాలమున ధర్మభూతజ్ఞానము తనయాశ్రయమాత్రమునకే స్వయంప్రకాశమైనట్లు ముక్తులకు నాయవస్థయందు ఇది స్వయంప్రకాశమైతే విరోధములేదు. ధర్మభూతజ్ఞానముయొక్క తనస్వరూపమును ప్రకాశింపఁజేసెడి శక్తియైనది విషయములను ప్రకాశింపఁజేయుటలేని కాలమందు కర్మవిశేషములచే ప్రతిబంధింపఁబడినదైనట్లు శుద్ధసత్త్వముయొక్క తనస్వరూపమును ప్రకాశింపఁజేసెడి శక్తియును బద్ధావస్థయందు

౭. ఆత్మావిలుమ్ జ్ఞానత్తిలుమ్ భిన్నమానపడియెన్నెన్నిల్;

౮. నానెన్ఱు తోన్ఱ్ఱామైయాలుమ్, శరీరఙ్గళాయ్ పరిణమిక్కైక్కు-
యాలుమ్,

సత్త్వమ్ బద్ధర్క్కు ప్రకాశియాతొழிకిఱతు: "ధియస్స్వయంప్రకాశత్వం ముక్తౌ స్వాభావికం యథా । బద్ధే కదాచి త్సంరుద్ధం తథాత్రాపి నియమ్యతే." ఇవ్వళవు అవస్థాన్తరాపత్తి, వికారిద్రవ్యత్తుక్కు విరుద్ధమన్ఱు. ఆకైయాల్ ప్రమాణప్రతిపన్నార్థత్తుక్కు యుక్తివిరోధఙ్గళ్ వழியిల్లై" ఎన్ఱు ఇప్పడి రహస్యత్రయసారత్తిలే ప్రతిపాదిక్కైయాలే.

౭. కీழ், ఆత్మావుమజడమాయ్ జ్ఞానము మజడమాయిరుక్కచ్చెయ్తే అన్యోన్యమ్ భిన్నమెన్నుమిత్తై దర్శిప్పిత్తాప్పోలే, శుద్ధసత్త్వముమ్ అజడమాయిరుక్కచ్చెయ్తే యివైయిరణ్డిలుమ్ భిన్నమాయిరుక్కుమ్బడియై దర్శిప్పిక్కైక్కాక తజ్జిజ్ఞాసుప్రశ్నత్తై యనువదిక్కిఱార్. (ఆత్మావిలుమ్ జ్ఞానత్తిలుమ్ భిన్నమానపడియెన్నెన్నిల్) ఎన్ఱు.

౮. అనేకహేతుక్కళాలే యతుతన్నై దర్శిప్పిక్కిఱార్. (నానెన్ఱు తోన్ఱ్ఱామైయాలుమ్) ఎన్ఱు తుడఙ్గి.

అతావతు - ఆత్మవస్తు ప్రత్యక్కాకైయాలే అహమెన్ఱు ప్రకాశియానిఱ్కుమ్, ఇతుపరాక్కాకైయాలే ఇదమెన్ఱే ప్రకాశిప్పతు. ఇత్తాలే, ఆత్మావిల్ భిన్నమెన్ఱపడి. శరీరాదికళాయ్ పరిణమిక్కైయాలే ఆత్మావిలుమ్ జ్ఞానత్తిలుమిరణ్డిలుమ్ భిన్నమెన్ఱపడి. ఏకరూపనాకైయాలే

---

౭. ఆత్మకన్నను జ్ఞానముకన్నను భిన్నమాట యెట్లన్నను?

౮. నేనని తోచకపోవుటచేతను, శరీరములై పరిణమించుట
చేతను,

ప్రతిబంధింపఁబడినదియగుటచే శుద్ధసత్త్వము బద్ధులకు ప్రకాశింపకుండును. "జ్ఞానముయొక్క స్వయంప్రకాశత్వము ఎటులముక్తులయెడ స్వాభావికమును, బద్ధునియెడ నొకానొకపుడు నిరోధింపఁబడినదియునో అట్లిచ్చటనును నియమింపఁబడుచున్నది" ఇంతటియవస్థాంతరము కలుగుట వికారముగలద్రవ్యమునకు విరుద్ధముకాదు. కాబట్టి ప్రమాణములచే సిద్ధమైనయర్థమునకు యుక్తివిరోధము చెప్ప వీలులేదు" అని యిట్లు రహస్యత్రయసారమందు ప్రతిపాదించుటచే.

౭. క్రింద ఆత్మయు నజడమై జ్ఞానము నజడమైయుండ పరస్పరము భిన్నమను దీనిని చూపించినటుల, శుద్ధసత్త్వము నజడమైయుండ వీనిరెంటికన్న భిన్నమైయుండు విధమును చూపించుటకుగాను దాని నెరుగకోరివానిప్రశ్న ననువదించుచున్నారు. (ఆత్మకన్నను జ్ఞానముకన్నను భిన్నమాటయెట్లన్నను) అని.

౮. అనేకహేతువులచే దానిని చూపించుచున్నారు. (నేననితోచకపోవుటచేతను) అని మొదలుపెట్టి.

అనగా - ఆత్మవస్తువు ప్రత్యక్కగుటచేతను 'అహం' [నేను] అని ప్రకాశింపుచుండును, ఇదిపరాక్కగుటచే 'ఇదం' [ఇది] అనిగదా ప్రకాశించుట. ఇందువలన ఆత్మకంటే వేరుఅనుట. శరీరము మొదలైనవిగ పరిణమించుటచే ఆత్మకన్నను జ్ఞానముకన్నను రెంటికన్నను

విషయఙ్గళై యొఴియవుమ్ తానే తోన్ఱుకైయాలుమ్, శబ్ద
స్పర్శాదికళుణ్డాకైయాలుమ్, భిన్నమాకక్కడవతు.
౯. మిశ్రసత్వమావతు - సత్వరజస్తమస్సుక్కళ్ మూన్ఱోడుఙ్గూడి
బద్ధచేతనరుడైయ జ్ఞానానన్దఙ్గళుక్కు తిరోధాయకమాయ్,

ఆత్మావుక్కు పరిణామమిల్లైయిఱే. జ్ఞానత్తుక్కు పరిణామముణ్డేయాకిలుమ్ శరీరాదికళాయ్‌పరిణమియాతిఱే. విషయనిరపేక్షమాక ప్రకాశిక్కైయాలుమ్, శబ్దస్పర్శాదికళుక్కాశ్రయమాకైయాలుమ్, విషయసన్నిధియిలొఴియ ప్రకాశిప్పతుజ్ఞాయ్యాతే శబ్దాద్యాశ్రయమన్ఱిక్కే తద్గ్రాహకమాయిరుక్కిఱ జ్ఞానత్తిల్ భిన్నమెన్ఱపడి.

౯. ఆకవిప్పడి శుద్ధసత్త్వత్తినుడైయప్రకారత్తై యరుళిచ్చెయ్‌తారాయ్ నిన్ఱార్ కీழ్; అనన్తరమ్ మిశ్రసత్వప్రకారత్తై యరుళిచ్చెయ్‌వతాక (మిశ్రసత్వమావతు) ఎన్ఱు తుడఙ్గుకిఱార్.

మిశ్రసత్వమావతు - రజస్తమస్సుకళోడే కూడిన సత్వగుణత్తైయుడైత్తానతు. అత్తైయరుళిచ్చెయ్‌కిఱార్ (సత్వరజస్తమస్సుకళ్ మూన్ఱోడుఙ్గూడి) ఎన్ఱు [1] "త్రిగుణం తజ్జగద్యోనిరనాది ప్రభవావ్యయమ్" [2] "త్రిగుణంకర్మిణాం క్షేత్రం ప్రకృతే రూపముచ్యతే" [3] "సత్వం రజ స్తమ ఇతిగుణాః ప్రకృతిసమ్భవాః" ఎన్నక్కడవతిఱే. (బద్ధచేతనరుడైయ జ్ఞానానన్దఙ్గళుక్కు తిరోధాయకమాయ్) అతావతు - గుణత్రయాత్మకమాయిరుక్కైయాలే రజస్తమోంశత్తాలే జ్ఞానాదికళుక్కుతిరోధానత్తై ప్పణ్ణుమెన్కై. చేతనరుడైయజ్ఞాన

విషయములను విడచి తానే తోచుటచేతను, శబ్దస్పర్శాదులు
కలుగుటచేతను, భిన్నముకావలెను.
౯. మిశ్రసత్వమైనది - సత్వరజస్తమస్సులు మూటితోడంగూడి
బద్ధచేతనులయొక్క జ్ఞానానందములకు తిరోధాయకమై,

వేఱు అనుట. ఒక్కరూపము కలిగియుండుటచే ఆత్మకు పరిణామము లేదుగదా. జ్ఞానమునకు పరిణామమున్నను శరీరాదులుగ పరిణమింపదుగదా. విషయముల నపేక్షింపక ప్రకాశించుటచేతను, శబ్దస్పర్శాదులకాశ్రయమగుటచేతను, విషయములసన్నిధానమందుకాక ప్రకాశింపనిదియును శబ్దాద్యాశ్రయముకాక దానిని గ్రహించునదియైయుండు జ్ఞానముకన్న వేఱు అనుట.

౯. కాగా, నిట్లు క్రింద శుద్ధసత్వముయొక్క విధమును సెలవిచ్చినవారైరి. ఇకను మిశ్రసత్వపువిధమును సెలవిచ్చునదిగ (మిశ్రసత్వమైనది) అని మొదలు పెట్టుచున్నారు.

మిశ్రసత్వమైనది రజస్తమస్సులతోకూడిన సత్వగుణమును కలిగియున్నది. దానిని సెలవిచ్చుచున్నారు. (సత్వరజస్తమస్సులు మూటితోడం గూడి) అని. [1] "కారణము జన్మము నాశములేనిదియును, సత్వ రజ స్తమోగుణస్వరూపమైనదియును, అగు అది (అవ్యక్తము) జగత్కారణమైనది." [2] "సత్వ రజ స్తమోగుణాత్మకమగు కర్మవశ్యులయొక్క స్థానము ప్రకృతియొక్కరూపముగ చెప్పబడుచున్నది" [3] "సత్వము రజస్సు తమముననుగుణములు ప్రకృతివలన గలిగినవి" అనదగియున్నదిగదా. (బద్ధచేతనులయొక్క జ్ఞానానందములకు తిరోధాయకమై) అనగా గుణత్రయాత్మకమైయుండుటచే రజస్తమోంశముచేత జ్ఞానాదులకుతిరోధానమును[అడ్డు]చేయుననుట. చేతనులయొక్క జ్ఞానానందములకుఅడ్డుఅయి అనిసామాన్యముగ

విపరీతజ్ఞానజనకమాయ్,

న్గళుక్కు తిరోధాయకమాయెన్ఱు సామాన్యేనశొల్లాతే, (బద్ధచేతనరుడైయ) ఎన్ఱు విశేషిక్కైయాలే - కర్మసంసృష్టరాన చేతనరుడైయ జ్ఞానాదికళుక్కేయతు తిరోధాయకమెన్ఱపడి. అల్లతు ఐచ్ఛికమాక ప్రాకృతశరీరపరిగ్రహమ్పణ్ణుకిఱ నిత్యముక్తరుడైయజ్ఞానాదికళుక్కు ఇతు సఙ్కోచత్తైప్పణ్ణవేణ్డివరుమిఱే ఆకైయాలే [౧]“అహృతసహజదాస్యాస్సూరయస్స్రస్తబన్ధా విమలచరమదేహా ఇత్యమీరఙ్గధామ । మహితమనుజతిర్యక్స్థావరత్వాశ్రయన్తే” ఎన్గిఱపడియే నిత్యముక్తరుమిఙ్గేవన్దు ప్రాకృతదేహఙ్గళై పరిగ్రహిత్తు శేషిక్కు అతిశయత్తైప్పణ్ణుమళవిలవర్కళుక్కితు సఙ్కోచత్తైప్పణ్ణామైయాలే, బద్ధచేతనరుడైయ జ్ఞానాదికళుక్కేయితు తిరోధాయకమెన్నుమిడమ్ సిద్ధమ్. [౨]“అనీశయా శోచతిముహ్యమానః”[౩]“అనాదిమాయయాసుప్తః” [౪] ‘భగవన్మాయారోహితస్వప్రకాశః’ ఎన్నక్కడవతిఱే. (విపరీతజ్ఞానజనకమాయ్) విపరీతజ్ఞానమావతు - అతస్మింస్తద్బుద్ధిః. అతావతు - అనాత్మావాన దేహత్తిలాత్మబుద్ధియుమ్, అస్వతన్త్రమాన వాత్మవస్తువిల్ స్వతన్త్రబుద్ధియుమ్, అనన్యశేషమానవతుతన్నిల న్యశేషత్వబుద్ధియుమ్, అనీశ్వరరానవర్కళ్ పక్కలీశ్వరత్వబుద్ధియుమ్, అపురుషార్థమానవైశ్వర్యాదికళిలే పురుషార్థత్వబుద్ధియుమ్, అనుపాయఙ్గళానవఱ్ఱిల్ ఉపాయత్వబుద్ధియుమ్ తుడక్కమానవై. యథాజ్ఞానత్తైమఱైక్కుమళవన్ఱిక్కే, ఇప్పడియిరున్దుళ్ళ విపరీతజ్ఞానఙ్గళైయుమ్ బద్ధచేతనర్క్కుణ్డాక్కానిఱ్కుమాయిత్తు. [౫] ‘భగవత్స్వరూపతిరోధానకరీం విపరీతజ్ఞానజననీమ్’ ఎన్ఱు

విపరీతజ్ఞానజనకమై,

చెప్పక (బద్ధచేతనులయొక్క) అనివిశేషించుటచే కర్మముతోఁగూడిన చేతనులయొక్క జ్ఞానాదులకే యది అడ్డుఅనుట. లేక ఐచ్ఛికముగ ప్రాకృతశరీరపరిగ్రహమును చేసెడి నిత్యముక్తులయొక్క జ్ఞానాదులకు నిది సంకోచమును చేయవలసివచ్చునుగదా. కాబట్టి [౧]“హరింపఁబడని సహజదాస్యముగల నిత్యసూరులును, జారిపోయిన సంసారబంధముగల ముక్తులును, నిర్మలమైన చరమశరీరముగల ముముక్షువులును అనువీరు శ్రీరంగమందు మనుష్యత్వ తిర్యక్త్వ స్థావరత్వములను పొందుచున్నారు.” అనుచొప్పున నిత్యముక్తులు నిచ్చటికేవచ్చి ప్రాకృతదేహములను పరిగ్రహించి శేషికతిశయమును చేయునపుడు వారలకిది సంకోచమును చేయకపోవుటచే బద్ధచేతనులయొక్క జ్ఞానాదులకే యిదిఅడ్డుఅనునంశము సిద్ధము. [౨]“భోగ్యభూతమైన ప్రకృతిచేత నాచ్ఛాదింపఁబడినవాఁడై జీవుడు శోకింపుచున్నాడు” [౩]“అనాదియగు నవిద్యచేనిద్రించినవాఁడు.” [౪]“ఈశ్వరునిదియు మాయాశబ్దముచే జెప్పబడునదియునగుప్రకృతిచేతను కప్పబడిన ఆత్మప్రకాశముగల” అనతగినవిగదా. (విపరీతజ్ఞానజనకమై) విపరీతజ్ఞానమనగా-అదికానిదానియందు అతలంపు. అనగా-ఆత్మకానిదేహమందు ఆత్మయనెడి తలంపును, అస్వతంత్రమగు ఆత్మవస్తువునందు స్వతంత్రమనెడి తలంపును, మరియొకదానికి శేషముకానిదానియందు మఱియొకనికి శేషమనియెడితలంపును, ఈశ్వరుడుకానిదానియందు ఈశ్వరుడనెడితలంపును, పురుషార్థములుకాని ఐశ్వర్యాదులయందు పురుషార్థములనియెడితలంపును, ఉపాయములుకానివానియందు ఉపాయములనియెడి బుద్ధియును, మొదలైనవి. సరియగు జ్ఞానమును మరపించుటకాక ఇట్లుండు విపరీతజ్ఞానములను బద్ధచేతనులకు కలుగచేయునదియయ్యెను. [౫]‘భగవంతునిస్వరూపమును మఱుగుపరచునదియును విపరీతజ్ఞానమును పుట్టించునదియును’ అని దీనిని భాష్యకారులును సెల

నిత్యమాయ్, ఈశ్వరనుక్కు క్రీడాపరికరమాయ్, ప్రదేశభేద
త్తాలుమ్ కాలభేదత్తాలుమ్ సదృశమాయుమ్ విసదృశమాయు
మిరుక్కుమ్ వికారఙ్గళై యుణ్డాక్కక్కడవతాయ్,

ఇతుతన్నై భాష్యకారరుమరుళిచ్చెయ్తారిఱే. (నిత్యమాయ్) అతావతు - ఉత్పత్తివినాశరహితమాయిరుక్కై. [౧]"అజామేకామ్" [౨]"గౌరనాద్యన్తవతీసాజనిత్రీ భూతభావినీ" [౩]"అచేతనాపరార్థాచ నిత్యా సతతవిక్రియా" [౪]"వికారజననీ మజ్ఞానమష్టరూపా మజాంధ్రువామ్" ఎన్నక్కడవతిఱే. (ఈశ్వరనుక్కు క్రీడాపరికరమాయ్) అతావతు - సర్వేశ్వరనుడైయజగత్సృష్ట్యాదిలీలైక్కుపకరణమాయిరుక్కై. [౫]"క్రీడతో బాలకస్యేవ చేష్టాంతస్య నిశామయ," [౬]"అప్రమేయో నియోజ్యశ్చయత్రకామగమోవశీ। మోదతే భగవాన్భూతై ర్బాలః క్రీడనకైరివ," [౭]"త్వంన్యఞ్చద్భిరుదఞ్చద్భిః కర్మసూత్రోపపాదితైః। హరేవిహరసిక్రీడాకన్దుకై రివజన్తుభిః" ఎన్ఱు శొల్లప్పడుకిఱ సర్వేశ్వరనుడైయ లీలైక్కు గుణత్రయాత్మికైయాన ప్రకృతియిఱే ప్రధానోపకరణమ్. [౮]"సితాసితాచరక్తాచ సర్వకామదుఘావిభో" ఎన్నక్కడవతిఱే. [౯]"దైవీహ్యేషాగుణమయీ" ఎన్ఱు తానేయరుళిచ్చెయ్తానిఱే. (ప్రదేశభేదత్తాలుమ్ కాలభేదత్తాలుమ్ సదృశమాయుమ్ విసదృశమాయుమిరుక్కుమ్ వికారఙ్గళైయుణ్డాక్కక్కడవతాయ్) ప్రదేశభేదమావతు - గుణవైషమ్యముళ్ళ ప్రదేశముమ్. ఇతుతనక్కు గుణవై

నిత్యమై, ఈశ్వరునకు క్రీడాపరికరమై, ప్రదేశభేదముచేతను
కాలభేదముచేతను సదృశమైయును విసదృశమైయునుండు వి
కారములను పుట్టించునదై,

విచ్చిరిగదా. (నిత్యమై) అనగా- పుట్టుకచావులేనిదై యుండుట. [౧]"పుట్టుకలేనిదియు నొక్కటియును" [౨]"ప్రకృతి, ఆద్యంతములు లేనిదియును సమష్టివ్యష్టిసృష్టులను చేయునదియును" [౩]"ప్రకృతి, అచేతనంబును ఇతరులకు శేషమును నిత్యమును ఎల్లప్పుడును వికరించునదియును" [౪]"వికారమునుకలుగఁజేయునదియు జ్ఞానశూన్యమైనదియును ఎనిమిదిరూపములుకలదియును జన్మములేనిదియును స్థిరమైనదియునగు ప్రకృతిని" అనఁదగియున్నదిగదా. (ఈశ్వరునకుక్రీడాపరికరమై) అనగా సర్వేశ్వరునియొక్క జగత్సృష్ట్యాదిలీలకుపకరణమైయుండుట. [౫]"ఆడుకొనుచున్న బాలునిచేష్టంబోలు వానిచేష్టనుచూడుము" [౬]"అపరిచ్ఛేద్యుడును నియోగింపబడనివాడును స్వేచ్ఛాసంచారియు సర్వమువశమందుకలవాడును అగుభగవంతుడు క్రీడోపకరణముతో బాలుడువలె భూతములతో ఎచ్చట సంతోషించుచున్నాడో" [౭]"ఓ శ్రీహరీ! నీవుకర్మసూత్రమున కట్టబడినవియును పైకెగయుచున్నవియును క్రిందికిపడుచున్నవియునగు జంతువులతో ఆటకొరకైనబంతులతోవలె క్రీడించుచున్నావు" అనిచెప్పబడుచున్న సర్వేశ్వరునియొక్కలీలకు గుణత్రయాత్మికయగు ప్రకృతిగదా ప్రధానోపకరణము. [౮]"ఓస్వామీ తెల్లనిదియును నల్లనిదియును ఎఱ్ఱనిదియును (అనగా సత్త్వరజస్తమోగుణాత్మిక) సమస్తమైనకోరికలను ఇచ్చునదియును" అనఁదగియున్నదిగదా. [౯]"క్రీడించుటకు ప్రవర్తించిననాచేతనిర్మింపఁబడినదియును సత్త్వరజస్తమోగుణమయమైనదియునగు ఈమాయ" అని తానే సెలవిచ్చియున్నాడుగదా. (ప్రదేశభేదముచేతను కాలభేదముచేతను సదృశమైయును విసదృశమైయునుండు వికారములనుపుట్టించునది) ప్రదేశమనగా-గుణవైషమ్యములేని ప్రదేశమును గుణవైషమ్యముగల ప్రదే

ప్రకృతి, అవిద్యై, మాయైయెన్గిఱపేర్కళైయుడైత్తాయిరుక్కు మచిద్విశేషమ్.

షమ్యముళ్ళతు, కార్యోన్ముఖమాన స్థూలత్తిలేయి ఱే. అల్లాతవిడమెల్లామ్ గుణసామ్యాపన్నమాయిరుక్కుమిత్తనై. అతిల్, గుణవైషమ్యమిల్లాతవిడమ్ సదృశవికారమాయిరుక్కుమ్; వైషమ్యముళ్ళవిడమ్ విసదృశవికారమాయిరుక్కుమ్. సదృశవికారమావతు - నామరూపవిభాగనిర్దేశానర్హమాయిరుక్కుమ్ సూక్ష్మవికారమ్. విసదృశవికారమావతు - నామరూపవిభాగ నిర్దేశయోగ్యమాయిరుక్కుమ్ స్థూలవికారమ్. ౧"గుణసామ్యమనుద్రిక్తమన్యూనమ్" ఎన్గైయాలే అవ్యక్తావస్థైయిలుళ్ళ వికారమెల్లామ్ సదృశమాయిర్క్కుమ్. మహదాది విసదృశవికారమాయిరుక్కుమ్. ఇని కాలభేదమావతు - సంహారకాలముమ్, సృష్టికాలముమ్. సంహారకాలత్తిలితు అవిభక్తతమస్సాయ్క్కిడక్కైయాలే, ఓరిడత్తిలుమ్గుణవైషమ్య మిల్లామైయాల్ ఎఙ్గుమొక్క సదృశవికారమాయిరుక్కుమ్. సృష్టికాలత్తిలే భగవదధిష్ఠాన విశేషత్తాలే విభక్తమాయ్, కార్యోన్ముఖమాయ్, గుణవైషమ్యమ్బిఱన్దవాఱే విసదృశవికారత్తై యుడైత్తాకానిఱ్కుమ్. సతతవికారాస్పదమాయిరుక్కైయాలే యితుక్కు సత్తాప్రయుక్తమిఱేవికారమ్. అతినుడైయ హ్రాస్వ్యసాక్ష్యనిబన్ధనమాన విభాగనిర్దేశమిఱే యుళ్ళతు. అల్లతునిర్వికార మాయిరుప్పతోరవస్థైయుమిల్లైయిఱే. (ప్రకృతి, అవిద్యై, మాయైయెన్గిరపేర్కళై యుడైత్తాయిరుక్కు మచిద్విశేషమ్.) మిశ్రసత్వమావదు - ఇప్పడిఇరుప్పతోరచిద్విశేషమెన్ఱు, వాక్యాన్వయమ్.

ప్రకృతి, అవిద్య, మాయయను పేరులం గలిగియుండు నచిద్విశేషము.

శమును. దీనికి గుణవైషమ్యముగలుగుట కార్యోన్ముఖమైనస్థూలమందుగదా. అట్లుకాని ప్రదేశమంతయును గుణములు సమానముగగలదియైయుండు నింతియ. అందుగుణవైషమ్యము లేనియెడము సదృశవికారమైయుండును. వైషమ్యముగలయెడము విసదృశవికారమైయుండును. సదృశవికారమనగా- నామరూపవిభాగము సేయుటకు తగకయుండు సూక్ష్మవికారము. విసదృశవికారమనగా- నామరూపవిభాగము సేయుటకు యోగ్యమైయుండు స్థూలవికారము. ౧" గుణసామ్యమనగా - గుణములకు హెచ్చుతగ్గులు లేకయునికి" అనుటచే అవ్యక్తావస్థయందలి వికారమెల్ల సదృశమైయుండును. మహత్తుమొదలువిసదృశమైయుండును. ఇఁక కాలభేదమనగా-సంహారకాలంబును సృష్టికాలంబును. సంహారకాలమందిది యవిభక్తతమస్సైయుండుటచే అచ్చోటను గుణవైషమ్యము లేకపోవుటచే నంతటను సదృశవికారమైయుండును. సృష్టికాలమందు భగవంతుడు అధిష్ఠించియుండుటచే విభక్తమై కార్యోన్ముఖమై గుణవైషమ్యము కలిగినతోడనే విసదృశవికారమును కలుగచేయునదిగానుండును. ఎల్లప్పుడును వికారమునకు స్థానమైయుండుటచే దీనికి సత్తాప్రయుక్తముగదా వికారము. దానియొక్క తగ్గుహెచ్చులవలనగలిగిన విభాగనిర్దేశమేగలది. అట్లుకాక నిర్వికారమైయుండు నొకయవస్థయు లేదుగదా. (ప్రకృతి, అవిద్య, మాయ, యనుపేరులు గలిగియుండు నచిద్విశేషము) మిశ్రసత్వమనునది యిట్లుండు నొకయచిద్విశేషమని వాక్యాన్వయము.

౧౦. ప్రకృతియెన్గిఱతు-వికారజ్గళై ప్పిఱప్పిక్కైయాలే; అవిద్యై యెన్గిఱతు - జ్ఞానవిరోధియాకైయాలే; మాయైయెన్గిఱతు - విచిత్రసృష్టియై ప్పణ్ణుకైయాలే.

౧౦. ప్రకృత్యాదినామభేదజ్గళితనుడైయ స్వభావజ్గళై ప్పఱ్ఱివన్దతెన్గిఱార్. (ప్రకృతియెన్గిఱతు) ఎన్ఱు తుడజ్గి.

అతావతు - ౧"మూలప్రకృతిరవికృతిః" ఇత్యాదికళిలే ప్రకృతిశబ్దమ్ కారణవాచియాక చ్చొల్లప్పట్టతిఱే. ఇతుతానుపాదనకారణత్తుక్కేవాచకమ్. ఆకైయిఱే, బ్రహ్మత్తినుడైయ జగదుపాదానత్వత్తైచ్చొల్లుకిఱసూత్రకారర్,—౨"ప్రకృతిశ్చప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్" ఎన్ఱు ప్రకృతి శబ్దత్తాలేశొల్లిఱ్ఱు. ఆకైయాల్ ఇత్తైప్రకృతియెన్గిఱతు, మహదాదివికారజ్గళై త్తన్పక్కలినిన్ఱుమ్ జనిప్పిక్కైయాలే. అవిద్యాశబ్దమ్, విద్యాభావత్తుక్కుమ్, విద్యేతరత్తుక్కుమ్ విద్యావిరోధిక్కుమ్ వాచకమాయిరున్దతే యాకిలుమ్, విషయానుగుణమాయిఱే ప్రయోగమిరుప్పతు. ఆకైయాలిత్తైయవిద్యై యెన్గిఱతు జ్ఞానవిరోధియాకైయాలే. (జ్ఞానానన్దజ్గళుక్కు త్తిరోధాయకమాయ్) ఎన్ఱు, ఇతినుడైయజ్ఞాన విరోధిత్వన్దాన్ కీళే శొల్లపట్టదిఱే. అసురరాక్షసాదికళై ఆశ్చర్యకరత్వత్తైప్పఱ్ఱ మాయాశబ్దత్తాలే శొల్లుకిఱాప్పోలే, ఇత్తైయుమ్ మాయైయెన్గిఱతు - విచిత్రసృష్టియై పణ్ణుకైయాలే. అతావతు - ఒన్ఱుపోలొన్ఱన్ఱిక్కే విస్మయనీయజ్గళాన కార్యజ్గళై జనిప్పిక్కై.

---

౧౦. ప్రకృతియనుట - వికారములను పుట్టించుటచేత; అవిద్యయనుట - జ్ఞానవిరోధియగుటచేత; మాయయనుట-విచిత్రసృష్టిని చేయుటచేత.

---

౧౦. ప్రకృత్యాదినామభేదములు దీనియొక్క స్వభావములను పట్టివచ్చినవని యనుచున్నారు. (ప్రకృతియనుట) అనిప్రారంభించి.

అనగా-౧"మూలప్రకృతివికృతికాదు" అను మొదలగువానియందు ప్రకృతిశబ్దము కారణమును చెప్పునదిగ చెప్పఁబడినది ఇదియుపాదానకారణమునకే వాచకము. కావుననే బ్రహ్మము జగత్తునకుపాదానకారణము అనిచెప్పెడిసూత్రకారులు —౨"ప్రకృతియును ఉపాదానంబును ప్రతిజ్ఞాదృష్టాంతములకువిరోధము లేకుండుటవలన" అనిప్రకృతిశబ్దముచే చెప్పినది. కావున దీనినిప్రకృతియనుట మహదాదివికారములను తనపక్కనుండి పుట్టించుటచే. అవిద్యాశబ్దము విద్యలేమికిని, విద్యకన్న వేరునకును, విద్యావిరోధికిని, వాచకమైనదైనను విషయానుగుణముగాగదా ప్రయోగముండుట. కావున దీనినవిద్యయనుట జ్ఞానవిరోధియగుటచే. (జ్ఞానానందములకు తిరోధాయకమై) అని. ఇది జ్ఞానమునకువిరుద్ధము అనునంశ మెక్రింద చెప్పబడినదిగదా. అసురులయొక్కయు రాక్షసులయొక్కయు, వ్యాపారములను ఆశ్చర్యకరములగుటను పట్టిమాయాశబ్దముచే చెప్పునట్లు దీనినిమాయయనుటవిచిత్రసృష్టిని చేయుటచే. అనగా ఒక్కదానివలెనొకటికాక ఆశ్చర్యకరములగు కార్యములనుపుట్టించుట.

౧౧. ఇతుతాన్ "పొఙ్గైమ్బులనుమ్ పొఱిగళైన్దుమ్ కరుమేన్దిరియమ్మైమ్ మ్బూతమిఙ్గివ్వుయిరేయ్ పిరకిరుతిమానాఙ్గారమనఙ్గళ్" ఎన్గిఱ పడియే ఇరుపత్తునాలుతత్త్వమాయిరుక్కుమ్.

౧౧. ఏవమ్భూతమానవచిత్తుతాన్ కార్యకారణరూపేణ అనేక తత్త్వమాయిరుక్కుమ్బడియై యరుళిచ్చెయ్కిఱార్. (ఇతుతాన్ పొఙ్గైమ్బులన్) ఎన్ఱు, తుడఙ్గి.

ఐమ్బులన్-శబ్దాదిగళ్. పొఙ్గుతలాల్ చేతనరై వికృతరామ్బడిపణ్ణక్కైక్కుడానవివఱ్ఱి నుడైయ వుద్రేక ఙ్జొల్లుకిఱతు. ఇవ్విడత్తిల్ విశేష్యమాత్రమే అపేక్షితమ్. పొఱిగళైన్దావన-శ్రోత్రాదికళ్. కరుమేన్దిరియమ్-వాగాదికళ్. ఐమ్బూతమ్-గగనాదికళ్. ఇఙ్గివ్వుయిరేయ్ పిరకిరుతి ఎన్ఱతు-సంసారదశైయిలివ్వాత్మావోడే అత్యన్తసంస్పృష్టైయాయ్ క్కిడక్కిఱప్రకృతియెన్ఱపడి. ఇఙ్గుమ్ విశేష్యమాత్రమిఱే తత్త్వసఙ్ఖ్యైక్కు వేణ్డువతు. మానాఙ్గారమనఙ్గళావన - మహానుమ్, అహఙ్కారముమ్, మనస్సుమ్. ఇప్పడి ఇరువత్తునాలుతత్త్వత్తైయు మరుళిచ్చెయ్కిఱనాళ్వార్, తన్మాత్రఙ్గళై యరుళిచ్చెయ్యాతే శబ్దాదికళై యరుళిచ్చెయ్తతు తన్మాత్రఙ్గళుక్కు భూతఙ్గళోడు స్వరూపభేదమిన్ఱియిలే అవస్థాభేదమాత్రమాకైయాలే. తన్మాత్రఙ్గళానభూతఙ్గళ్ పత్తైయుమ్ అఞ్జుతత్త్వమాక్కి శబ్దాదికళైన్దైయుమ్ ఐన్దుతత్త్వఙ్గళాకక్కొణ్డు ఇవైయుమ్, ఏకాదశేన్ద్రియఙ్గళుమ్, ప్రకృతి మహదహఙ్కారఙ్గళుమాక చతుర్వింశతి తత్త్వమెన్ఱుకొళ్ళువతు మొరుపక్షముణ్డాకైయాలే, ఉభయపక్షత్తిలుమ్ తత్త్వసఙ్ఖ్యైయిల్ న్యూనాతిరేకమిల్లైయిఱే. ఆకైయాల్, ఇప్పాట్టిల్చొన్నపడియే యిరుపత్తునాలు తత్త్వమాయిరుక్కుమెన్ఱతాయిఱ్ఱు.

౧౧. ఇది "పొఙ్గైమ్బులనుమ్ పొఱిగళైన్దుమ్ కరుమేన్దిరియమ్మైమ్బూతమిఙ్గివ్వుయిరేయ్ పిరకిరుతిమానాఙ్గారమనఙ్గళ్" అనుచొప్పున ఇరువదినాలుగు తత్త్వములై యుండును.

౧౧. ఇట్టియచిత్తు కార్యకారణరూపమున అనేకతత్త్వమైయుండు విధమును సెలవిచ్చుచున్నారు. (ఇదిపొఙ్గైమ్బులన్) అని మొదలుపెట్టి.

ఐమ్బులన్-శబ్దాదులు. పొంగుటచే చేతనులను వికృతులగునటుల చేయుటకు సమర్థమైన వీనియొక్క యుద్రేకము చెప్పబడుచున్నది. ఇచ్చటవిశేష్యమాత్రమే వివక్షితము. పొఱిగళైన్దు-అనగా శ్రోత్రాదులు. కరుమేన్దిరియమ్-వాగాదులు. ఐమ్బూదమ్- గగనాదులు. ఇఙ్గివ్వుయిరేయ్ పిరకిరుతి, అన్నది సంసారదశయందియాత్మతో మిక్కిలి కలిసియుండు ప్రకృతియనుట. ఇచ్చటను విశేష్యమాత్రమె తత్త్వసంఖ్యకు కావలసినది. మానాఙ్గారమనంగళ్ అనునవి మహత్తు, అహంకారము, మనస్సును. ఇట్లు ఇరువదినాలుగుతత్త్వములను సెలవిచ్చెడి ఆళ్వారులు తన్మాత్రలను సెలవివ్వక శబ్దాదులను సెలవిచ్చినదితన్మాత్రలకు భూతములతో స్వరూపభేదము కాక అవస్థాభేదమాత్రమగుటచే తన్మాత్రలైనభూతములు పదింటిని ఐదుతత్త్వములంజేసి శబ్దాదులైదింటిని ఐదుతత్త్వములుగగొని ఇవియును పదునొకండింద్రియములును ప్రకృతి మహదహంకారములునుగ ఇరువదినాల్గుతత్త్వము లనికొనునదియు నొకపక్షముండుటచే. రెండుపక్షములయందును తత్త్వముల లెక్కలో హెచ్చుతగ్గులేదుగదా. కాబట్టి ఈపాశురమందుచెప్పబడినట్లు ఇరువదినాల్గుతత్త్వమై యుండుననుట యయ్యెను.

౧౨. ఇతిల్ ప్రథమతత్త్వమ్ ప్రకృతి.

౧౩. ఇతు అవిభక్తతమస్సెన్ఱుమ్, అక్షరమెన్ఱుమ్ శిలవవస్థైకళై యుడైత్తాయిరుక్కుమ్.

౧౨. ఇప్పాట్టిల్ తత్త్వఙ్గళైచ్చొన్నవిత్తనైయొழியే అవఱ్ఱినుడైయ క్రమకథనమ్ పణ్ణిఱ్ఱిల్లైయిఱే. ఆకైయాల్ ఇతిల్ ప్రథమతత్త్వమేతెన్నుమాకాఙ్క్షైయిలే యరుళిచ్చెయ్కిఱార్. (ఇతిల్ ప్రథమతత్త్వమ్ ప్రకృతి) ఎన్ఱు.

ప్రకృతియెన్ఱుమ్, ప్రధానమెన్ఱుమ్, అవ్యక్తమెన్ఱుమ్, ప్రథమతత్త్వత్తుక్కుప్పేర్. ప్రకృతియెన్ఱు శొల్లుకైక్కడియున్నే శొల్లప్పట్టతు; ప్రధానమెన్గిఱతు - ఎమ్పెరుమానుడైయలీలైక్కు ప్రధానమానవుపకరణమాకైయాలే. అవ్యక్తమెన్గిఱతు - అనభివ్యక్తగుణవిభాగమాకైయాలే.

౧౩. ఇప్పడి ప్రథమతత్త్వమాన ప్రకృతిక్కుణ్డానవవస్థావిశేషఙ్గళై యరుళిచ్చెయ్కిఱార్. (ఇతు అవిభక్తతమస్సు) ఎన్ఱు తుడఙ్గి.

అతావతు- ౧"అవ్యక్తమక్షరే లీయతే, అక్షరం తమసి లీయతే, తమః పరే దేవ ఏకీభవతి" ఎన్గిఱపడియే సంహృతిసమయత్తిల్ అవ్యక్తావస్థైపోయ్ అక్షరావస్థమాయ్, అతుతానుమ్ పోయ్ మిగవుమ్ అతిసూక్ష్మమాయ్, తమశ్శబ్దవాచ్యమాయ్, అతుతానుమ్ నామరూపవిభాగానర్హమామ్పడి సర్వేశ్వరన్పక్కలిలే ఏకీభవిత్తునిఱ్కైయాలే అవిభక్తతమస్సెన్ఱుమ్. సర్గకాలమ్ వన్దవాఱే —"ప్రాదురాసీత్తమోనుదః" ఎన్గిఱపడియే అవనాలే ప్రేరితమాయ్క్కొణ్డు నామరూపవిభాగ

౧౨. ఇందు ప్రథమతత్త్వము ప్రకృతి.

౧౩. ఇది అవిభక్త తమస్సనియు, విభక్తతమస్సనియు, అక్షరమనియు కొన్నియవస్థలను గలదై యుండును.

౧౨. ఈపాశురమందు తత్త్వముల పేరులను చెప్పుటమాత్రమే గాక వానియొక్క వరుసను చెప్పలేదు. కానవీనిలో మొదటితత్త్వమేదియను నాకాంక్షలో సెలవిచ్చుచున్నారు. (ఇందు ప్రథమతత్త్వము ప్రకృతి) యని.

ప్రకృతియనియును ప్రధానమనియును అవ్యక్తమనియును ప్రథమతత్త్వమునకు పేరు. ప్రకృతియని చెప్పుటకుకారణము మున్నే చెప్పబడినది. ప్రధానమనుట శ్రీమన్నారాయణుని యొక్క లీలకు ముఖ్యమైనయుపకరణమగుటచే, అవ్యక్తమనుట గుణములను విభజించుటకు శక్యముకాక పోవుటచే.

౧౩. ఇట్లుప్రథమతత్త్వమైన ప్రకృతికిగల యవస్థావిశేషములను సెలవిచ్చుచున్నారు. (ఇదియవిభక్తతమస్సు) అని మొదలుపెట్టి.

అనగా- ౧"అవ్యక్తమక్షరమందు లయమునొందుచున్నది, అక్షరము తమస్సున లయమొందుచున్నది, తమస్సు పరదైవమందు ఏకీభవింపుచున్నది" అనుచొప్పున సంహారసమయమందు అవ్యక్తావస్థపోయి అక్షరావస్థకలదై అదియునుపోయి అతిసూక్ష్మమై అదియును నామరూపవిభాగమునకు తగనియట్లు సర్వేశ్వరుని పక్కను ఏకీభవించియుండుటచే అవిభక్తతమస్సనియు, సృష్టిసమయమువచ్చినపుడు —"తమస్సునుపోగొట్టువాడు ప్రాదుర్భవించెను" అనుచొప్పున వానిచేప్రేరణచేయ బడినదగుచు నామరూపవిభాగమునకు తగినదౌనట్లు వానివద్దినుండి

యోగ్యమామ్బడి అవస్థకళ్ నిన్రుమ్ విభక్తమాయ్ కార్యోన్ముఖమాకైయాలే విభక్తతమస్సెన్రుమ్, అనన్తరమ్, తత్సఙ్కల్పవిశేషత్తాలే పురుషసమష్టిగర్భమాన వచేతనమెన్రు, వివేకిక్కైక్కు మపదమామ్బడియాన తమోవస్థైకులైన్దు పురుషసమష్టిగర్భత్వమ్ తోన్రుమ్బడియాన వవస్థైయైప్రాపిత్తునిఱ్కైయాలే యక్షరమెన్రుమ్, ఇజ్జనేశిలవవస్థైకళైయుడైత్తాయిరుక్కుమెన్గై. ఆకైయాల్, ఇతుఅవిభక్తతమస్సాకైయావతు-అవ్యక్తాక్షరావస్థైకళ్ కులైన్దు తమశ్శబ్దవాచ్యమాయ్, నామరూపవిభాగానర్హమామ్బడి సర్వేశ్వరన్పక్కలిలే ఏకీభవిత్తునిఱ్కై. విభక్తతమస్సావతు-నామరూపవిభాగార్హమామ్బడి విభక్తమాయ్ కార్యోన్ముఖమాకై. అక్షరమాకైయావతు-ఇతుఅచిత్తెన్రుమ్ ఇతినుళ్ళే పురుషసమిష్టి కిడక్కిఱతెన్రుమ్ వివేకిక్కవొణ్ణాతపడి అతిసూక్ష్మమాయిరుక్కిఱ తమోవస్థైకులైన్దు పురుషసమష్టిగర్భత్వమ్ తోన్రుమ్బడియానవవస్థైయై భజిక్కైయెన్రతాయిఱ్ఱు. "గుణత్రయవైషమ్యంస్యానన్తరపూర్వావస్థా గుణసామ్యమ్, గుణసామ్యలక్షణమవ్యక్తమ్, యస్యామవస్థాయాం గుణసామ్యంవైషమ్య మప్యస్ఫుటమ్, తదవస్థస్య చేతనసమష్టి గర్భత్వమక్షరశబ్దేనోచ్యతే. నతు చేతనమాత్రమ్, తస్యావ్యక్తప్రకృతిత్వ తమోవికృతిత్వాయోగాత్. అతస్సర్వంతత్వజాతం చిదచిదాత్మకంమన్తవ్యమ్. ౧"ప్రధానాదివిశేషాన్తం చేతనాచేతనాత్మకమ్" ఇతిపరాశరవచనాత్. అత్రతుచిద్గర్భవస్తున్యక్షరశబ్ద ఉపచరితః, ప్రయోగేఽన్యథాసిద్ధే శక్త్యన్తరకల్పనాఽయోగాత్, ౨"అక్షరంతమసిలీయతే" ఇతిచిద్గర్భ

వేఱై కార్యోన్ముఖమగుటచే విభక్తతమస్సు అనియు, తరువాతవానిసంకల్పవిశేషముచే పురుషసమష్టిగర్భమైన యచేతనము అనివివేచించుటకు శక్యముకాని తమోవస్థపోయి పురుషసమష్టిగర్భము అనితోచుటకు శక్యమైన యవస్థనొంది యుండుటచే అక్షరమనియును ఇట్లనే కొన్నియవస్థలను కలిగియుండును అనుట. కాబట్టి ఇది అవిభక్తతమస్సు అగుట యనగా—అవ్యక్తాక్షరావస్థలుపోయి తమశ్శబ్దవాచ్యమై నామరూపవిభాగానర్హమగునట్లు సర్వేశ్వరుని ప్రక్కను ఏకీభవించియుండుట. విభక్తతమస్సనగా—నామరూపవిభాగార్హమగునట్లు విభక్తమై కార్యోన్ముఖమగుట. అక్షరమాట యనగా— ఇదియచిత్తనయును దీనిలో పురుషసమష్టియుంటున్నదనియును వివేచించుటకు శక్యముకానట్లు అతిసూక్ష్మమైయుండుతమోవస్థపోయి పురుషసమష్టిగర్భము అనితోచుటకు శక్యమైన యవస్థను పొందుటయని తాత్పర్యము. "సత్త్వరజస్తమోగుణములు మూటికిని వైషమ్యముగలయవస్థకు దగ్గరనున్న వెనుకటియవస్థగుణసామ్యమనంబడు. అదియెయవ్యక్తావస్థ. ఏ అవస్థయందు గుణసామ్యవైషమ్యములు రెండునుస్ఫుటముగాఁదెలియఁబడవో అట్టియవస్థంజెందియున్న చేతనసమూహము గర్భమునందుండుట అక్షరశబ్దముచేతఁ జెప్పఁబడుచున్నది. కాన జీవుడుమాత్రము (అక్షరశబ్దవాచ్యుడు) కాదు; వానికి అవ్యక్తమునకు కారణమాటయు తమస్సునకు కార్యమాటయును కలుగమి వలన. కాబట్టి ౧"ప్రకృతితత్త్వము మొదలు పృథివీతత్త్వము కొసవరకునుండు తత్త్వములన్నియును చేతనాచేతనస్వరూపములు" అను పరాశరవాక్యముంబట్టి తత్త్వములన్నియు చేతనాచేతన స్వరూపముంగలవిగ తలంపవలెను. ఇచ్చట చేతన సమష్టిగర్భంబగు వస్తువునందక్షరశబ్దము లాక్షణికము-ప్రయోగమునకు శక్త్యంతరము కల్పింప నక్కరలేక లక్షణచేతనే సర్వ్వాహమాచుండ శక్త్యంతరమును కల్పించుట తగదుగాన. ౨"అక్షరముతమస్సునందు లీనమగుచున్నది" అనినప్రకారము చేతనగర్భత్వమునచిత్త్వ

౧౮. ఇతిల్ నిన్ఱుమ్ గుణవైషమ్యత్తాలే మహదాదివికారఙ్గళ్ పిఱక్కుమ్.
౧౯. గుణఙ్గళాకిఱన - సత్త్వరజస్తమస్సుక్కళ్.

త్వమ్ అచిత్త్వమపియత్రవివేక్తుమశక్యంతదవస్థ మతిసూక్ష్మం ప్రధానశబ్దేనాభిలప్యమ్. అక్ష రాద్యవస్థాప్రాప్త్యౌన్ముఖ్యవిశిష్టం తదేవ విభక్తంతమః. తదౌన్ముఖ్యరహితం అవిభక్తంతమః, పర మాత్మశరీరతయా విచిన్త్యయితు మశక్యమ్, సలిలవితీర్ణ లవణచన్ద్రకాన్తసలిల సూర్యకాన్తస్థ వహ్నికల్పమ్ సర్వజ్ఞపరమాత్మైకవేద్యమవతిష్ఠతే. భూతలవినిహితబీజస్థానీయమవిభక్తంతమః, మృన్నిస్సృతబీజవద్విభక్తంతమః, సలిలసంసృష్టార్ద్రశిథిలావయవ బీజతుల్యమక్షరమ్, ఉచ్ఛూ నబీజసమానమవ్యక్తం, అఙ్కురస్థానీయో మహాన్ ఇతివివేకః' ఎన్ఱు, సుబాలోపనిషద్వ్యాఖ్యాన త్తిలే శ్రుతప్రకాశికాకారర్ ఇతినుడైయ అవస్థావిశేషఙ్గళై సుస్పష్టమాకవరుళిచ్చెయ్‌తార్. ఇత్తాల్ - అక్షరముమ్, తమస్సుమ్, కుసుమత్తినుడైయ ముకుళకోరకావస్థైకళ్ పోలే యితినుడైయ సఙ్కోచదశైయాకైయాలే, మహదాదికళైప్పోలే తత్త్వాన్తరమన్ఱెన్నుమిడమ్ సిద్ధమ్.

౧౮. ఇని, ఇన్దప్రకృతియిల్ నిన్ఱుమ్ మహదాది వికారఙ్గళ్ జనిక్కుమ్ముఱై మూలమిన్న తెన్గిఱార్. (ఇతిల్ నిన్ఱుమ్ గుణవైషమ్యత్తాలే మహదాదివికారఙ్గళ్ పిఱక్కుమ్) ఎన్ఱు.

గుణఙ్గళుక్కు వైషమ్యమావతు - పరస్పరోద్రేకమ్.

౧౯. అప్పడియిరుక్కిఱగుణఙ్గళ్ తానెవైయెన్నుమాకాఙ్క్షైయిలే, (గుణఙ్గళాకిఱన - సత్త్వర జస్తమస్సుక్కళ్) ఎన్గిఱార్.

---

౧౮. ఇందునుండి గుణవైషమ్యముచే మహదాదివికారములు పుట్టును.
౧౯. గుణములనగా - సత్వ రజ స్తమస్సులు.

మును ఏయవస్థయందు వేరుజేయ శక్యముకాదో అట్టి యతిసూక్ష్మమగు నవస్థ ప్రధానశబ్దముచేఁ జెప్పఁబడతగినది. అక్షరావస్థను పొందుటకున్ముఖమైయుండు అదియె విభక్తతమస్సు. అట్లున్ముఖము గానిది అవిభక్తతమస్సు. అది పరమాత్మకు శరీరమనితలపనశక్యమై, నీటగలసినయుప్పు, చంద్ర కాంతమునందలినీరు, సూర్యకాంతము నందలియగ్గియుంబలె నున్నదై సర్వజ్ఞుడగు పరమాత్మ కొక్కనికె తెలియదగియున్నది. భూమియందుణుచబడిన విత్తుంబోలినది యవిభక్తతమస్సు. మంటినుండి వెలువడిన విత్తుంబోలినది విభక్తతమస్సు. నీటితోకలిసి నాని శిథిలావయవమగు గింజంబోలినది యక్షరము. ఉబ్బిబద్దలైన బీజముంబోలినది అవ్యక్తము. మొలకవంటిది మహత్తు అని యెరుగఁదగినది' అని సుబాలోపనిషద్వ్యాఖ్యానంబున శ్రుతప్రకాశికాకర్తలు దీని యొక్కయవస్థావిశేషములను స్పష్టముగా నానతిచ్చినారు. ఇందువలన అక్షరము, తమస్సునను రెండును పుష్పముయొక్కముకుళ (వికసింపనారభించిన మొగ్గ) కోరకా (పట్టిమొగ్గ) వస్థలవలె దీనియొక్కసంకోచావస్థలేయగుటచే మహదాదులవలె మరియొకతత్త్వముకాదనునంశము సిద్ధము.

౧౮. ఇకనీప్రకృతిలోనుండి మహదాది వికారములుపుట్టుటకు మూలమియ్యదియను చున్నారు. (ఇందునుండి గుణవైషమ్యముచే మహదాదివికారములుపుట్టును) అని.

గుణములకు వైషమ్యమనగా - పరస్పరము నుద్రేకించుట.

౧౯. అట్లుండెడి గుణములెవ్వియను నాకాంక్షలో (గుణములనగా - సత్వరజస్తమస్సులు) అనుచున్నారు.

౧౬. ఇవై ప్రకృతిక్కు స్వరూపానుబన్ధికళాన స్వభావఙ్గళాయ్, ప్రకృత్యవస్థైయి లనుద్భూతఙ్గళాయ్, వికారదశైయి లుద్భూతఙ్గళాయిరుక్కుమ్.

---

౧౬. ఇవైతానిరుక్కుమ్బడియెజ్ఞనేయెన్గిఱ శఙ్కైయిలే యరుళిచ్చెయ్కిఱార్. (ఇవై ప్రకృతిక్కు) ఎన్ఱు తుడఙ్గి.

(ఇవై ప్రకృతిక్కు స్వరూపానుబన్ధికళాన స్వభావఙ్గళాయ్) [౧]"సత్త్వంరజస్తమఇతిగుణాః ప్రకృతిసంభవాః" [౨]"ప్రకృతేః క్రియమాణాని గుణైఃకర్మాణిసర్వశః" [౩]"సత్త్వంరజస్తమ ఇతి ప్రకృతేర్గుణాః" ఎన్నక్కడవతిఱే. స్వరూపానుబన్ధికళెన్ఱతు-ఆగన్తుకఙ్గళన్ఱిక్కే సత్తాప్రయుక్తఙ్గళాకైయాలే, ఇవఱ్ఱైయొழிన్దిరుప్పతోరవస్థైయుమిల్లైయెన్గై. ఇవఱ్ఱైస్వభావఙ్గళెన్ఱుమ్, ప్రకృతిక్కుస్వరూపానుబన్ధికళెన్ఱుమ్ శొల్లుకైయాలే, [౪]'మూలప్రకృతిర్నామసుఖదుఃఖమోహాత్మకాని లాఘవప్రకాశ చలనోపష్టంభనగౌరవావరణకార్యాణ్యత్యన్తాతీన్ద్రియాణి కార్యైకనిరూపణవివేకాని అన్యూనానతిరేకాణి సమతాముపేతాని సత్త్వరజస్తమాంసిద్రవ్యాణి' ఎన్ఱు ఇవఱ్ఱై ద్రవ్యఙ్గళాకవుమ్, ఇవైతానేప్రకృతిక్కు స్వరూపమాకవుమ్ కొళ్ళుకిఱ సాఙ్ఖ్యమతమ్నిరస్తమాయిఱ్ఱు. ఇన్దమతనిరాకరణార్థమాకవిఱే ఆళవన్దార్ [౫]"గుణాఃప్రధానమ్" ఎన్ఱుపిరిత్తరుళిచ్చెయ్తతు. (ప్రకృత్యవస్థైయిలనుద్భూతఙ్గళాయ్, వికారదశైయిలుద్భూతఙ్గళాయిరుక్కుమ్) అతావతు-సామ్యాపన్నఙ్గళాయిరుక్కైయాలే ప్రకృత్యవస్థైయిలివఱ్ఱి

---

౧౬. ఇవి ప్రకృతికి స్వరూపానుబంధులైనస్వభావములై, ప్రకృత్యవస్థయం దనుద్భూతములై, వికారదశయం దుద్భూతములై యుండును.

---

౧౬. ఇవియుండురీతియెట్లు అనెడిశంకలో నానతిచ్చుచున్నారు. (ఇవిప్రకృతికి) అని మొదలుపెట్టి.

(ఇవి ప్రకృతికి స్వరూపానుబంధులైనస్వభావములై) [౧]"సత్త్వము,రజము,తమము, అను గుణములు ప్రకృతివలనంగల్గినవి" [౨]"ప్రకృతియొక్కగుణములచేతను చేయబడుచున్న సమస్తమైనకర్మములను" [౩]"సత్త్వము, రజస్సు, తమస్సు అని ప్రకృతియొక్కగుణములు" అనఁదగియున్నదిగదా. స్వరూపానుబంధులనగా ఆగంతుకములుగాక సత్తాప్రయుక్తములగుటచేతను వీని విడిచియుండు నొక్కయవస్థయును లేదనుట. వీనిని స్వభావములనిన్నీ ప్రకృతికి స్వరూపానుబంధులనిన్నీ చెప్పుటచే [౪]'మూలప్రకృతి అనగా-సుఖదుఃఖమోహాత్మకమైనవియు లాఘవప్రకాశచలనఉపష్టమ్భగౌరవఆవరణములు కార్యముగా గలిగినవియు ఇంద్రియములకు గోచరముకానివియు కార్యమాత్రమందే నిరూపించి యెరుగతగినవియు హెచ్చుతగ్గులులేనివియు సమత్వమును పొందినవియునగు సత్త్వరజస్తమస్సులనెడి ద్రవ్యములు' అని వీనిని ద్రవ్యములుగాను వీనినెప్రకృతికి స్వరూపముగాను గ్రహించెడి సాంఖ్యమతము నిరసింపఁబడినదయ్యెను. ఈమతమును నిరసించుటకయ్యేగదా యామునాచార్యులు [౫]"గుణములు, ప్రధానము" అని విడదీసి సెలవిచ్చినది. (ప్రకృత్యవస్థయం దనుద్భూతములై వికారదశయం దుద్భూతములై యుండును). అనగా సామ్యమునొందియుండు నవియై యుండుటచే ప్రకృత్యవస్థలో వీనియొక్క స్వరూపవిభా

౧౭. సత్త్వమ్, జ్ఞానసుఖఙ్గళై యుమ్, ఉభయసఙ్గత్తైయుమ్ పిఱప్పిక్కుమ్.
౧౮. రజస్సు, రాగతృష్ణాసఙ్గఙ్గళై యుమ్, కర్మసఙ్గత్తైయుమ్ పిఱప్పిక్కుమ్.

నుడైయస్వరూపవిభాగమ్ తోన్ఱాతు. వైషమ్యాపత్తియాలే వికృత్యవస్థైయిలివఱ్ఱినుడైయస్వరూపవిభాగమ్ తోన్ఱియిరుక్కుమెన్గై. [1] 'సత్త్వరజస్తమాంసిత్రయోగుణాః, ప్రకృతేస్స్వరూపానుబన్ధినస్స్వభావవిశేషాః కార్యైకనిరూపణీయాః, ప్రకృత్యవస్థాయామనుద్భూతాస్తద్వికారేషు మహదాదిషూద్భూతాః' ఎన్ఱు భాష్యకారరు మరుళిచ్చెయ్‌తతు.

౧౭. వికారదశైయిలివైతాన్ కార్యైకనిరూపణీయఙ్గళాకైయాలే, కార్యకథనముఖత్తాలే ఇవఱ్ఱినుడైయ స్వరూపఙ్గళై దర్శిప్పిక్కిఱార్. (సత్త్వమ్ జ్ఞానసుఖఙ్గళైయుమ్ ఉభయసఙ్గత్తైయుమ్ పిఱప్పిక్కుమ్) అతావతు-సత్త్వగుణమ్నిర్మలమాకైయాలే జ్ఞానసుఖావరణమన్ఱిక్కే అవఱ్ఱుక్కుజనకముమాయ్, అవఱ్ఱినుడైయ పేఱ్ఱుక్కుప్రవర్తిక్కుమ్బడియవైయిరణ్డిలుమ్ సఙ్గత్తైయుముణ్డాక్కుమెన్గై. [2]"తత్రసత్త్వంనిర్మలత్వాత్ప్రకాశకమనామయమ్।సుఖసఙ్గేనబధ్నాతి జ్ఞానసఙ్గేనచానఘ" ఎన్ఱుక్కడవతిఱే.

౧౮. (రజస్సు, రాగతృష్ణాసఙ్గఙ్గళైయుమ్ కర్మసఙ్గత్తైయుమ్ పిఱప్పిక్కుమ్) [3]"రజోరాగాత్మకంవిద్ధి తృష్ణాసఙ్గసముద్భవమ్।తన్నిబధ్నాతి కౌన్తేయ కర్మసఙ్గేనదేహినమ్" ఎన్ఱుక్కడవతిఱే. రాగమావతు-యోషిత్పురుషర్కళుక్కున్యోన్యముణ్డానస్పృహై. తృష్ణైయావతు-శబ్దాదిసర్వవిషయస్పృహై. కర్మసఙ్గమావతు- క్రియైకళిల్ స్పృహై.

---

౧౭. సత్త్వము, జ్ఞానసుఖములను ఉభయసంగమును పుట్టించును.
౧౮. రజస్సు, రాగతృష్ణాసంగములను కర్మసంగమును పుట్టించును.

గముతోఁచదు. వైషమ్యమునొందుటచే వికృత్యవస్థయందు వీనియొక్క స్వరూప విభాగముతోఁచియుండును. [1]"సత్త్వరజస్తమస్సులనెడి మూడుగుణములు ప్రకృతియొక్క స్వరూపానుబంధులైన స్వభావవిశేషములు, కార్యముల చేతనే నిరూపింపతగినవి, ప్రకృత్యవస్థయందు అనుద్భూతములై ప్రకృతివికారములగు మహదాదులయందుద్భూతములు" అనిగదా భాష్యకారులు నానతిచ్చినది.

౧౭. వికారదశయందు ఇవి కార్యము చేతనే నిరూపింపఁదగిన వగుటచే కార్యములను చెప్పెడి వ్యాజమున వీనియొక్క స్వరూపములను చూపించుచున్నారు. (సత్త్వము జ్ఞానసుఖములను ఉభయసంగమును పుట్టించును) అనగా - సత్త్వగుణము నిర్మలమగుటచే జ్ఞానసుఖములను మాతగాక వానిని పుట్టించునదియై వానిని పొందుటకు ప్రవర్తించునట్లు వాని రెంటియందును సంగమును కలుగఁజేయును.—[2]"వానిలో సత్త్వగుణము నిర్మలమగుటవలన ప్రకాశింపఁజేయునది, నిర్దోషమైనది. ఓ పాపములులేనివాఁడా! సుఖమునందలి సంగముచేతను జ్ఞానమునందలి సంగముచేతను బంధింపుచున్నది". అనఁదగియున్నదిగదా.

౧౮. (రజస్సు రాగ తృష్ణాసంగములను కర్మసంగమును పుట్టించును) [3]"రాగస్వరూపమగు రజోగుణమును తృష్ణాసంగముల పుట్టుకఁగలదానిగా నెఱుంగుము. ఓకుంతీపుత్రుడా ఆదిపురుషుని కర్మసంగముచేత బంధింపుచున్నది" అనఁదగియున్నదిగదా. రాగమనగా- స్త్రీపురుషుల కొండొరులయందు గల్గెడి యాసక్తి. తృష్ణయనగా-శబ్దాది విషయము లన్నిటియందలి స్పృహ, కర్మసంగమనగా- క్రియయందలి ప్రీతి.

౧౯. తమస్సు, విపరీతజ్ఞాన త్తైయుమ్, అనవధాన త్తైయుమ్, ఆలస్య త్తైయుమ్, నిద్రైయైయుమ్ పిఱప్పిక్కుమ్.

౨౦. ఇవై సమఙ్గళానపోతు, వికారఙ్గళ్ సమఙ్గళుమాయ్, అస్పష్ట ఙ్గళుమాయిరుక్కుమ్. విషమఙ్గళానపోతు, వికారఙ్గళ్ విషమఙ్గ ళుమాయ్, స్పష్టఙ్గళుమాయిరుక్కుమ్.

---

౧౯. (తమస్సు, విపరీతజ్ఞానత్తైయుమ్, అనవధానత్తైయుమ్, ఆలస్యత్తైయుమ్, నిద్రైయై యుమ్ పిఱప్పిక్కుమ్) [౧]"తమస్త్వజ్ఞానజంవిద్ధి మోహనం సర్వదేహినామ్। ప్రమాదాలస్యనిద్రాభిస్తన్నిబధ్నాతిభారత" ఎన్నక్కడవతిఱే. విపరీతజ్ఞానమావతు-వస్తుయాథాత్మ్యవిపరీతవిష యమానజ్ఞానమ్. అనవధానమావతు - శెయ్యుమతిల్ నెఞ్జిల్ కుఱిక్కొళ్ళామై. ఆలస్యమావతు-ఒరు కార్యత్తిలుమ్ ఆరంభమన్ఱియిరుక్కుమ్శోప్పమ్. నిద్రైయావతు- పురుషనుక్కు ఇన్ద్రియప్రవర్తన శ్రాన్తియడియాకవరుకిఱసర్వేన్ద్రియప్రవర్తనోపరతి.

౨౦. ఇనియిగ్గుణఙ్గళినుడైయ సమదశైయిలుమ్, విషమదశైయిలుమ్ ప్రకృతియినుడైయ వి కారఙ్గళిరుక్కుమ్పడియై యరుళిచ్చెయ్కిఱార్. (ఇవై సమఙ్గళానపోతు) ఎన్ఱుతుడఙ్గి.

అతావతు - ఇగ్గుణఙ్గళ్ పరస్పరోద్రేకమాతల్, కృతోన్నద్రేకమాతల్లన్ఱిక్కే సామ్యాప న్నఙ్గళాయిరున్దపోతు, ప్రకృతియినుడైయవికారఙ్గళ్ నామరూపవిశేషరాహిత్యత్తాలేతన్నిల్ సమఙ్గళుమాయ్, ప్రమాణఙ్గళాల్ దర్శిక్కప్పోకాతపడిస్పష్టఙ్గళుమన్ఱిక్కేయిరుక్కుమ్. ఇగ్గుణ

---

౧౯. తమస్సు, విపరీతజ్ఞానమును, అనవధానమును, ఆలస్యమును, నిద్రను పుట్టించును.

౨౦. ఇవి సమములైనప్పుడు, వికారములు సమములై, అస్పష్టము లై యుండును. విషమములైనప్పుడు, వికారములు విషమము లై, స్పష్టములై యుండును.

---

౧౯. (తమస్సు, విపరీతజ్ఞానమును, అనవధానమును, ఆలస్యమును, నిద్రను పుట్టించును.) [౧]"అజ్ఞానమువలనఁ గలిగినతమస్సును అందరుశరీరులకును మోహమును కలుగఁజేయునదిగాను ఎఱుఁగుము. ఓభరతవంశమువాఁడా! అది ప్రమాదము, స్తబ్ధత్వము, నిద్ర అనువానిచేత బంధమును కలుగఁజేయును". అనదగియున్నదిగదా. విపరీతజ్ఞానమనగా-వస్తువుయొక్క యాథార్థ్యమునకు విపరీతవిషయమైనజ్ఞానము. అనవధానమనగా-తాను చేయంబూనినపనిలో గుఱిలేకపోవుట. ఆల స్యమనగా-ఒకకార్యమందును ఆరంభమునువదలియుండు బడలిక. నిద్రయనగా-పురుషునకు ఇం ద్రియములు ప్రవర్తించుటచేకల్గిన యలయికమొదలుగావచ్చు నన్నియింద్రియములయొక్క యు పనుల నుడుగుట.

౨౦. ఇకనీగుణములయొక్క సమదశయందును విషమదశయందును ప్రకృతియొక్క వికారములుండు విధమును సెలవిచ్చుచున్నారు. (ఇవి సమములైనప్పుడు) అనిమొదలుపెట్టి.

అనగా - ఈగుణములు పరస్పరోద్రేకముగాని కృతోన్నద్రేకముగాని లేక సామ్యము నొందియున్నప్పుడు ప్రకృతియొక్క వికారములు నామరూపవిశేషములేమిచే వానిలో నవిస మానములై ప్రమాణములచే చూడతగనియట్లు స్పష్టములుగాకయుండును. ఈగుణములు ఉద్రే

౨౧. విషమవికారఙ్గళిల్ ప్రథమవికారమ్ మహాన్.

౨౨. ఇతు సాత్త్వికమ్ రాజసమ్ తామసమెన్ఱు త్రివిధమాయ్, అధ్యవసాయజనకమాయిరుక్కుమ్.

ఙ్గళ్ ఉద్రేకిత్తువిషమఙ్గళానపోతు, ప్రకృతియినుడైయ వికారఙ్గళుమ్ నామరూపవిశేషరాహిత్యత్తాలేతన్నిల్ విషమఙ్గళుమాయ్ ప్రమాణఙ్గళాలే దర్శిక్కలామ్బడిస్పష్టఙ్గళుమాయిరుక్కుమెన్గై. ప్రదేశభేదత్తాలుమ్ కాలభేదత్తాలుమెన్ఱుకీఴ్చ్చొన్నతుక్కుమిన్దగుణసామ్యవైషమ్యఙ్గళేయిహేతు. అతిఙ్గేవిశదమాయిఱ్ఱు.

౨౧. ఇన్దగుణవైషమ్యప్రయుక్తమానవిషమవికారఙ్గళిల్ ప్రథమవికారమేతెన్నుమాకాఙ్క్షైయిలే, (విషమవికారఙ్గళిల్ ప్రథమవికారమ్ మహాన్) ఎన్గిఱార్.

౧ "గుణసామ్యాత్తతస్తస్మాత్క్షేత్రజ్ఞాధిష్ఠితాన్మునే । గుణవ్యఞ్జనసమ్భూతిః సర్గకాలే ద్విజోత్తమ" ఎన్నక్కడవతిఱే. అతావతు - గుణసామ్యత్తైయుడైత్తాయ్, క్షేత్రజ్ఞనానబద్ధచేతననాలే అధిష్ఠితమాన అవ్యక్తత్తిల్ నిన్ఱుమ్ వ్యక్తగుణోన్మేషహేతువాకైయాలే, గుణవ్యఞ్జనమెన్ఱు పేరానమహత్తత్త్వముత్పన్నమామెన్ఱపడి.

౨౨. ఇతినుడైయస్వరూపమిరుక్కుమ్బడియెఙ్ఙనేయెన్నుమాకాఙ్క్షైయిలేయరుళిచ్చెయ్కిఱార్. (ఇతుసాత్త్వికమ్) ఎన్ఱుతుడఙ్గి.

అతావతు-ఇన్దమహత్తత్త్వమ్, ౨"సాత్త్వికో రాజసశ్చైవ తామసశ్చ త్రిధా మహాన్" ఎన్ఱు

---

౨౧. విషమవికారములలో మొదటివికారము మహత్తు.

౨౨. ఇది సాత్త్వికము రాజసము తామస మని మూడువిధములై, అధ్యవసాయజనకమై యుండును.

కించి విషమములైనపుడు ప్రకృతియొక్క వికారములును నామరూపవిశేషములుండుటచే వానిలోనవి విషమములై ప్రమాణములచే చూడతగినట్లు స్పష్టములునైయుండుననుట. ప్రదేశభేదముచేతను కాలభేదముచేతను అని క్రిందచెప్పినదానికిని ఈగుణసామ్యవైషమ్యములే హేతువు. అది యిచ్చట విశదమయ్యెను.

౨౧. ఈగుణవైషమ్యముంబట్టి కల్గిన వికారములలో ప్రథమవికారమేదియను నాకాంక్షలో, (విషమవికారములలో మొదటివికారము మహత్తు) అనుచున్నారు.

౧"బ్రాహ్మణశ్రేష్ఠుడవైన ఓమునీ! సృష్టిసమయమున గుణసామ్యమునొందియున్నదియును క్షేత్రజ్ఞునిచే నధిష్ఠింపఁబడినదియును నగు [ప్రకృతివలన] గుణవ్యంజనముయొక్క సంభవము [అగుచున్నది]" అనదగియున్నదిగదా. అనఁగా గుణసామ్యమును కలదై క్షేత్రజ్ఞుడైన బద్ధచేతనునిచే నధిష్ఠింపబడిన అవ్యక్తమునుండి స్ఫుటముగాగుణములను తెలియుటకు హేతువగుటచే గుణవ్యంజనమను పేరుగలమహత్తత్త్వముత్పన్నమగునని తాత్పర్యము.

౨౨. దీనియొక్క స్వరూపముండు విధమెట్లు అను నాకాంక్షలో నానతిచ్చుచున్నారు. (ఇది సాత్త్వికము) అని మొదలుపెట్టి.

అనగా-ఈమహత్తత్త్వము ౨"మహత్తత్త్వము సాత్త్వికము, రాజసము, తామసము, నని

౨౩. ఇతిల్ నిన్ఱుమ్,

ప్రకాశప్రవృత్తి మోహహేతున్నేయమానసత్వరజస్తమోరూపగుణాన్వయత్తాలే, సాత్వికమ్, రాజసమ్, తామసమెన్ఱు త్రివిధమాయ్, [౧]"మహాన్బుద్ధిలక్షణః" ఎన్ఱు బుద్ధిలక్షణమాకైయాలే, అధ్యవసాయజనకమాయిరుక్కుమెన్ఱగై. అతిల్ సాత్వికబుద్ధియావతు- [౨]"ప్రవృత్తించ నివృత్తించ కార్యాకార్యే భయాభయే। బంధం మోక్షంచ యా వేత్తి బుద్ధిస్సా పార్థ సాత్వికీ" ఎన్ఱు ప్రవృత్తినివృత్తికళుడైయవుమ్, కార్యాకార్యఙ్గళినుడైయవుమ్, భయాభయఙ్గళినుడైయవుమ్, బన్ధమోక్షఙ్గళినుడైయవుమ్, యథావదధ్యవసాయమెన్ఱుమ్; రాజసబుద్ధియావతు- [౩]"యయా ధర్మమధర్మంచ కార్యంచాకార్యమేవ చ। అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థ రాజసీ" ఎన్ఱు ధర్మాధర్మఙ్గళైయుమ్ కార్యాకార్యఙ్గళైయుమన్యథావాకవఱితియిడుకైయెన్ఱుమ్; తామసబుద్ధియావతు - [౪]"అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా। సర్వార్థాన్విపరీతాంశ్చ బుద్ధిస్సా పార్థ తామసీ" ఎన్ఱు-అధర్మత్తై ధర్మమాకవుమ్, ధర్మత్తై అధర్మమాకవుమ్, ఇప్పడి సర్వార్థఙ్గళైయుమ్ విపరీతమాకవుమ్ నిశ్చయిక్కైయెన్ఱుమ్ భగవాన్ తానే గీతోపనిషత్తిలే యరుళిచ్చెయ్తాన్. ఆక, ప్రకృతియినుడైయ విషమవికారఙ్గళిల్ ప్రథమవికారమిన్నతెన్ఱుమ్, అతినుడైయ స్వరూపమిరుక్కుమ్పడియుమ్, అతినుడైయ కృత్యముమ్ శొల్లిన్ఱాయిన్ఱు.

